

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 08, జూలై 2025 | 16 పేజీలు




# రైతులు పూర్వ సేంద్రీయ పద్ధతులను అలవర్చుకోవాలి

## కలెక్టర్ డా.సత్యశారద


వివరాలు 16 లో..




నకిలీ విత్తనాలతో రైతులు మోసపో వద్దని, విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటు న్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలాల్లో 1521 ఎకరాల్లో మొక్కజొన్న వేసి పంట నష్టపోయిన 671 రైతులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం. కోదండరెడ్డి, తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడిఏ పి.ఓ.చిత్ర మిశ్రా లతో కలిసి 3 కోట్ల 80 లక్షల 97 వేల 264 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.

ప్రభాత వార్త వాజేడు





# నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దు

లక్ష ఐదు కోట్ల రూపాయలతో రైతులకు సంక్షేమ ఫలాలు

జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే రైతులకు నష్ట పరిహారం

పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. : మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఇందిరమ్మ పాలనలో దళారీ దందా ఉండదు

గిరిజన ప్రాంతంలో నకిలీ పదం వినిపిస్తే సహించేది లేదు : మంత్రి సీతక్క

కర్రె గుట్టలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం

విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నాం


2 లో..


# నేటి దేశ యువత కొత్త పరిశోధన మైలురాళ్లను నిర్దేశిస్తున్నారు

## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

నేటి దేశయువత పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డి)కి సిద్ధంగా కొత్త పరిశోధన మైలు రాళ్లను నిర్దేశిస్తున్నారు" అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, కాకతీయ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 7 ప్రభాతవార్త


2 లో..




# ఆర్థిక స్వావలంబన వైపు మహిళల అడుగులు

## కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా




16వ పేజీలో...

# నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దు



విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నాం.
లక్ష ఐదు కోట్ల రూపాయలతో రైతులకు సంక్షేమ ఫలాలు.
కర్రె గుట్టలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం
జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే రైతులకు నష్ట పరిహారం.
పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. : మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.
ఇందిరమ్మ పాలనలో దళారీ దందా ఉండదు.
గిరిజన ప్రాంతంలో నకిలీ పదం వినిపిస్తే సహించేది లేదు.
మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

**ప్రభాత వార్త వాజేడు**

నకిలీ విత్తనాలతో రైతులు మోసపో వద్దని, విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలాల్లో 1521 ఎకరాల్లో మొక్కజొన్న వేసి పంట నష్టపోయిన 671 రైతులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి, తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడిఏ పి.ఓ.చిత్ర మిశ్రా లతో కలిసి 3 కోట్ల 80 లక్షల 97 వేల 264 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులందరికీ ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని, రాష్ట్రంలోని రైతులకు లక్ష అయిదు కోట్ల రూపాయలు అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని అన్నారు. రైతులు విత్తనాలతో మోసపోకుండా రాష్ట్రంలో విత్తన చట్టాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. ఆదివాసీల జీవన విధానంలో మార్పు రావడానికి మంత్రి సీతక్క ప్రజా జీవితాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని, ప్రైవేటు కంపెనీల యజమానుల మెడలు వంచి రైతులకు నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల కృషి ఎన్నటికీ మరువలేమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలను అమలు చేస్తున్నదని, గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పర్యటక ప్రాంతాలు ఉన్నాయని, రానున్న రోజులలో కర్రెగుట్టలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. గతం లోని పాలకులు రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నారని, తాము అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ రాజ్యం ద్వారా రైతులకు అన్ని సంక్షేమ ఫలాలను అందజేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాలు సహకరించకపోయిన అప్పులు తీర్చుతూనే నూతన పథకాలను. ప్రవేశపెడుతున్నామని, జిల్లాలో పామాయిల్ పంట సాగు చేయడమే కాకుండా హార్టికల్చర్, సెరికల్చర్ ద్వారా రైతులకు ఆదాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా విత్తనాలు, ఫర్టిలైజర్ కొనుగోలు చేసిన పక్షంలో బిల్లులు తప్పనిసరిగా పొందాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఐదు నెలల పోరాట ఫలితంగా నేడు రైతులు ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్ట పరిహారం పొందుతున్నారని, ఇది చరిత్రలోనే నిలిచిపోతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పలుసార్లు సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రైవేట్ కంపెనీలను ఒప్పించడంలో విజయం సాధించ్చారని హర్షం వ్యక్తం చేశారు. పలు ప్రాంతాలలో లారీల సమస్య అధికమైందని సమస్య పరిష్కారం కోసం జిల్లా పోలీసు యంత్రాంగం తో చర్చించడం జరిగిందని, అవసరాలను దృష్టిలో ఉంచుకొని పలువురు మోసానికి గురి చేస్తారని తెలిపారు. దళారీ వ్యవస్థ రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బదులు కావాలని పిలుపు నిచ్చారు. 2019 సంవత్సరంలో రైతులు 2 వేల ఎకరాల మిర్చి పంట కోల్పోగా గత పాలకులు ఏ మాత్రం పట్టించుకోకుండా నేడు తాము చేస్తున్న పని తనాన్ని జీర్ణించుకోని కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను రైతులను ఎవరు మోసం చేసిన నష్టపరిహారం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఇది రైతులు సాధించిన విజయం అని, ఐదారు నెలలుగా ఈ సమస్య పై పోరాట ఫలితం అని అన్నారు. మల్టీనేషనల్ కంపెనీలతో ఫైట్ చేసి నష్టపరిహారం చెల్లించేలా చూశాం అన్నారు.చాలా కష్టపడి పనిచేశారని కలెక్టర్ దివాకర టి.ఎస్.ని అభినందిచారు.ఐదారు కంపెనీల వారందరిని ఒప్పించి నష్టపరిహారం చెల్లించేలా చేశామని, సీడ్ రైతులు కంపెనీలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనుమతులు ఉన్న కంపెనీలతోనే ఒప్పందాలు చేసుకుని కలిసి పనిచేయాలని అన్నారు. నష్టపోయి ఏ ఒక్క రైతు సూసైడ్ చేసుకోవద్దనీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక స్కీమ్ లు తెస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, భరోసా, సన్నాలకు బోనస్ లాంటివి తెచ్చిందని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దనీ రైతులని మోసం చేసి ఆర్గనైజర్లు బాగా సంపాదించుకున్నారని తెలిపారు. రైతులను మోసం చేసే ఆర్గనైజర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం అని అన్నారు. ఆర్గనైజర్లు రైతులకు డబ్బులు ఇవ్వకుండానే ఇచ్చినట్లు రాసుకున్నారని, అలాంటి దందాలు ఇక మానుకోండి లేదంటే బాగోదనీ హెచ్చరించారు.ఇది ప్రజా ప్రభుత్వం, రైతు ప్రభుత్వం, మంత్రి తుమ్మలకు ఈ ప్రాంతం పై పూర్తి అవగాహన ఉందని, ఇక్కడ ఆయన చాలా అభివృద్ధి పనులు చేశారనీ కొనియాడారు. ట్రైబల్ ఎమ్మెల్యేలంతా సీఎం ను కలిసి మా ప్రాంతంలో అదనంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరితే అదనంగా మంజూరు చేశారని అన్నారుఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయం, రైతు సంక్షేమ కమిటీ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ విత్తనం పై రైతుకు హక్కు ఉంటుందని దానిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న వెన్నుముక లాంటి వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం అదనంగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. పలు మండలాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి నిపుణుల కమిటీ నియమించి దేశంలోనే మొదటిసారిగా నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, విత్తనాలకు బండగారం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుల సంక్షేమ కమిషన్ సభ్యులు మరికాంతి భవాణి, రాములు నాయక్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, కె.వి. నర్సింహా రెడ్డి, మాజీ ఎంఎల్సి బాల సాని లక్షీ ్మనారాయణ, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి దేశ యువత కొత్తపరిశోధన మైలురాళ్లను నిర్దేశిస్తున్నారు

## తెలంగాణ ర్ట్రాష గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## - ప్రతీ విద్యార్థి జీవితం ఒక ఆనందభరితమైన క్షణం..: డాక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 7 ప్రభాతవార్త :**

"నేటి దేశయువత పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డి)కి సిద్ధంగా కొత్త పరిశోధన మైలురాళ్లను నిర్దేశిస్తున్నారు" అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, కాకతీయ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సోమవారం విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవ సందర్భంగా వివిధ ఫ్యాకల్టీ పీహెచ్‌డీ అభ్యర్థులకు పట్టాలు, వివిధ సబ్జెక్టుల మొదటి ర్యాంక్ పొందిన వారికీ గోల్డ్ మెడల్స్‌ను ప్రధానం చేస్తూ విద్యార్థులు, పరిశోధకులు, ఉపాధ్యాయులు, ఆహ్వానితులు, ప్రముఖులను ఉద్దేశించి కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ప్రసంగించారు. ప్రయోగాశాలకే కాకుండా, జీవితంలో కూడా సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు.

కాకతీయ విశ్వవిద్యాలయం ఉత్తర తెలంగాణలోనే ఒక మహత్తర విద్యాకేంద్రంగా అభివృద్ధి చెందిందన్నారు. న్యాక్ ఎ+ గ్రేడింగ్, 151 - 200 బ్యాండ్ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, దేశంలోనే మూడవ యుఐ। గ్రీన్ మెట్రిక్, జాతీయ స్థాయిలో ఫార్మసీ కళాశాల 84వ ర్యాంకింగ్ ఇవన్ని విశేష విజయాలు అని, ఇవన్ని కేవలం వనరులవల్ల మాత్రమే సాధ్యంకాదు ఉపాధ్యాయులు, పరిశోధకులు, విద్యార్థుల విజన్, పట్టుదలవల్ల సాధ్యమైనవన్నారు. జాతిపిత మహాత్మాగాంధి అన్నట్టు విద్యఅంటే శరీరం, మనస్సు, ఆత్మ అన్నింటిలోనే అత్యుత్తమని వెలికి తీయడమే", జాతీయ విద్యావిధానం 2020 దిశగా ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాల మెరుగుదల దీనికి అనుగుణంగా కృత్రిమా మేధా, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటాసైన్స్, న్యూట్రిషన్ సైన్స్ కోర్సులు కాకతీయ యూనివర్సిటీలో ప్రారంభించడం అభినందనియం అన్నారు. స్నాతకోత్సవం అంటే ఒక ముగింపుకాదని, ఒక కొత్త ప్రయాణంఅని భారత పూర్వపు రాష్ట్రపతి ఎ.పి.జే. అబ్దుల్‌కలాం అన్న మాటలు గుర్తు చేశారు. భారత ప్రధాని సూచించిన క్రిటికల్ థింకింగ్, క్రియేటివిటీ, కొలాబరేషన్, క్యురియాసిటి, కమ్యూనికేషన్ లాంటి నైపుణ్యాలు 21వ శతాబ్దపు దిక్సూచిలు అన్నారు. ప్రతీగొప్ప నాయకుడు ఒకప్పుడు విద్యార్థి అన్నారు. ధైర్యంగా ముందుకు సాగాలని, మార్పును ఆమోదించాలని, దయ, నైపుణ్యంతో సేవ చేయాలని తెలిపారు.



ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ కెమికల్ టెక్నాలజీ సంచాలకులు, శాంతి స్వరూప్ భట్నగర్ అవార్డు గ్రహిత డాక్టర్ డి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ స్నాతకోత్సవం అనేది ప్రతీ విద్యార్థి జీవితం ఒక ఆనందభరితమైన క్షణం అన్నారు. మీ విజయానికి కారణమైన తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, మిత్రులకు కృతజ్ఞతగా ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతం, తెలుగు మాధ్యమం అడ్డంకి కాదన్నారు. మనలక్ష్యం ముఖ్యం అని, కేవలం జ్ఞానం ఉంటె సరిపోదని, దానిని ఎలా ఉపయోగించుకోవాలో తెలియాలన్నారు. తన జీవితం అందుకు ఉదాహరణగా చెప్పారు. భారత ప్రభుత్వం యువత అభివృద్ధికి స్కిల్ ఇండియా, పీఎంకెవీవై, స్టార్ట్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా, అటల్ ఇన్నోవేషన్ మిషన్ వంటి కార్యక్రమాలు ప్రారంభించిందన్నారు. వికసిత్ భారత్ దీశగా ఆలోచించాలని, పరిశోధన ద్వార బలమైన దేశ నిర్మాణం జరుగుతుందన్నారు. జాతీయస్థాయి సంస్థ అయిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ కెమికల్ టెక్నాలజీ ద్వార తక్కువ ఖర్చులతో మందులు, కరోన సమయంలో దేశీయ టీకా, పర్యావరణ హిత న్యాప్కిన్‌లు, వ్యర్థాల నిర్వహణ విజయాలు అన్నారు. మంచి వ్యక్తులుగా ఎదగటానికి వినయంగా ఉండాలని, మూలాలు మరచిపోవద్దు అన్నారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి తన రిపోర్ట్‌లో విశ్వవిద్యాలయం గోల్డెన్ జుబ్లీ సంవత్సరంలో స్నాతకోత్సవం జరగటం గొప్ప అన్నారు. విశ్వవిద్యాలయం ఎన్నో మైలురాళ్ళు దాటిందన్నారు. తెలంగాణా ప్రభుత్వం రూపాయలు 144.00కోట్ల బ్లాక్ గ్రాంట్, రూ50కోట్ల అదనపు గ్రాంట్ మంజూరు చేసిందన్నారు. దీనిద్వారా విశ్వవిద్యాలయం మౌలిక వసతులు బలోపేతం అవుతాయన్నారు. ఇన్ఫోసిస్ సంస్థ కార్పొరేట్ సామజిక బాధ్యతలో భాగంగా 300కంప్యూటర్‌లకు గాను విడుతల వారిగా అందించిందన్నారు. గోల్డెన్ జూబ్లీ సందర్భంగా విశ్వవిద్యాలయంలో గోల్డెన్ జూబ్లీ అకాడమిక్ కాంప్లెక్స్, పి.వి.నరసింహరావు పరిశోధన, విజ్ఞానకేంద్రం, వేయిపడకల గర్ల్స్ హాస్టల్, యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ లో సెంటినరీ బ్లాక్‌ల నిర్మాణానికి ప్రభుత్వానికి డి.పి.ఆర్.పంపినట్టు తెలిపారు. కృత్రిమ మేడా, డేటా సైన్స్, పబ్లిక్ హెల్త్ లాంటి కోర్సులు ప్రారంభిస్తామన్నారు, జాతీయ సేవా పథకం, నేషనల్ కాడేట్ కాడేట్ లు జాతీయ స్థాయి ఉత్సవాలలో పాల్గొన్నారు అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయం డ్రగ్ రహిత క్యాంపస్ అన్నారు. సైబర్ సేఫ్టీ, యాంటీ ర్యాగింగ్, రక్తదాన శిబిరాలు, వన మహోత్సవం నిర్వహించామన్నారు. దివ్యంగా విద్యార్థిని పారా ఒలింపిక్స్పతకం సాదించారని, అలుమ్ని యూనివర్సిటీ తో కలిసి నడవాలన్నారు. ఫార్మసీ, పొలిటికల్ సైన్స్ అలుమ్నిలను అభినందించారు. లెర్నింగ్ నిరంతరం జరగాలని, వ్యక్తిత్వమే మనకు బలమైన ఆయుధం అన్నారు. మొత్తం 446 గోల్డ్ మెడల్స్, 374మంది విద్యార్థులకు పీహెచ్‌డీ ప్రధానం చేశారు. అంతకుముందు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఆడిటోరియంలో బోకేతో స్వాగతం పలికారు. ఎన్.సి.సి. కాడేట్‌లు గౌరవ వందనం చేశారు. అనంతరం అకాడమిక్ సెనేట్ మీటింగ్ నిర్వహించారు. గుర్తు గా ఒక ఫోటో సెషన్ చేశారు. పోలీస్ బ్యాండ్ లయబద్దంగా వేదిక మీదకు చేరారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్, డాక్టర్ బి.రమ, డాక్టర్ ఎన్.సుదర్శన్, డాక్టర్ చిర్రారాజు, డాక్టర్ సుకుమారి, ప్రొఫెసర్. ఎం.నవీన్, కే.అనితరెడ్డి, బాలు చౌహాన్, పుల్లూరి సుధాకర్, పూర్వపు ఉపకులపతి ఆచార్య ఎన్.లింగ మూర్తి, ఆచార్య బి.వెంకటరత్నం, అకాడమిక్ సెనెట్ సభ్యులు డాక్టర్ అంపశయ్య నవీన్, మాణిక్యం, గొల్లపూడి జగదీశ్, డీన్‌లు కామర్స్ డీన్‌లు ఆచార్య రాజేందర్ కట్ల, సోషల్ సైన్సెస్, ఆర్ట్స్ విభాగాల డీన్ ఆచార్య బి. సురేష్ లాల్, సైన్సు విభాగాల డీన్ ఆచార్య జి.హనుమంత్, ఫార్మసీ విభాగం డీన్ ఆచార్య జీ సమ్మయ్య, న్యాయ విభాగల డీన్ ఆచార్య ఎం.శ్రీనివాస్, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య ఎం. సదానందం పాల్గొన్నారు. గోల్డ్ మెడల్ విద్యార్థుల గ్రూప్ ఫోటోకోసం రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం పిలువగా, సంబందిత డీన్ లు పీహెచ్‌డీ అభ్యర్థులను పేరుపేరు న వేదిక మీదకు పిలిచి గవర్నర్, వైస్ ఛాన్సలర్, ముఖ్య అతిథిద్వార పట్టాలు ప్రధానం చేశారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పీహెచ్‌డీ అభ్యర్థుల, గోల్డ్ మెడల్స్ అవార్డుల కుటుంబ సభ్యులు, గోల్డ్ మెడల్స్ డోనార్‌లు, పూర్వపు రిజిస్ట్రార్‌లు, విశ్రాంత ఆచార్యులు, వివిధ కమిటీ ల సభ్యులు పాల్గొన్నారు.

# యూరియా కోసం అన్నదాతల వ్యదలు

**-పాలకులారా మా బాదలు పట్టించుకోరా అంటున్న రైతులు**

**-వేకువ జామునుండే యూరియా కోసం క్యూలైన్**



నల్లబెల్లి, జులై 7, ప్రభాతవార్త

వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా బస్తాల కోసం ప్రభుత్వం సరిగా ప్రణాళికలు ముందస్తుగా తయారు చేయకపోవడంతో యూరియా బస్తాలు వ్యవసాయానికి సరిపోను అందుబాటులో లేకపోవడంపై ఉన్న యూరియా బస్తాలు అయిపోతాయో అని ఆందోళనకు గురైన రైతులు యూరియా కోసం వ్యదలు పడుతున్నామని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా బస్తాలు విక్రయిస్తున్నారని తెలిసి వేకువ జామునుండే రైతన్నలు క్యూ లైన్లో నిలబడి ఎరువుల బస్తాల కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో గత ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు వ్యవసాయ పనులకు పక్కన పెట్టి యూరియా కోసం బారులు తీరడంతో పాటు క్యూ లైన్లో చెప్పులను ఉంచి యూరియా కోసం ఇబ్బందులను ఎదుర్కొన్నామని ప్రస్తుతం 11 ఏండ్ల క్రిందటి తంతు సమస్య మళ్లీ ఇప్పుడు మొదలైందని రైతన్నలు వాపోయారు. ఆరు కాలం కష్టపడే రైతన్న యూరియా బస్తాల కోసం వేకువ జామునుండే షాపుల ఎదుట కూ లైన్లో ఉన్నప్పటికి ఈ సమస్యపై పాలకులకు పట్టింపు లేదా అని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సూటి ప్రశ్న వేస్తున్నారు. ఇదిలా ఉండగా వ్యవసాయ సాగుకు అవసరమ్యే యూరియా బస్తాలు మార్చి నెల చివరి వారం నుండి ఏప్రిల్ నెల 2 వారం లోపు సంబంధిత వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం ఎంత యూరియా అవసరం పడుతుంతో అంచనా వేసి వ్యవసాయ సాగు సమయం వరకు అందుబాటులో ఉండాల్సిన యూరియా బస్తాలు అందుబాటులో లేకపోవడం ప్రభుత్వ, పాలకుల వైఫల్యమేనని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వ్యవసాయ పనులను పక్కన పెట్టి యూరియా బస్తాల కోసం బారులు తీరాల్సిన పరిస్థితి నెలకొనడం బాదాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత శాఖ రైతు సాగుకు అవసరమయ్యే యూరియాను రైతులకు అందుబాటులో ఉంచి సమస్య పరిష్కరించాలని లేని పక్షంలో రైతుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడుతామని అన్నదాతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇదిలా ఉండగా ప్రతి రైతు కేవలం ఒక యూరియా బస్తా కోసం ప్రభుత్వం ఎన్నడు లేని విధంగా ఆంక్షలు విధించి పట్టా పాస్‌పుస్తకం ఆధార్‌కార్డు తీసుకొచ్చి యూరియా బస్తాలు కొనుగోలు చేయాలని నిర్ణయించడం పట్ల రైతన్నలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు పేర్కొన్నారు.




## శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 7 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం నిర్వహించిన 23వ స్నాతకోత్సవం సోమవారం విశ్వవిద్యాలయ క్యాంపస్ ఆడిటోరియంలో శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ,పీజీ కళాశాలకు చెందిన బీఏ (ఎల్) విభాగ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి గౌరవ బంగారు పతకాలను పొందడం గర్వకారణం అని తెలిపారు. గోల్డ్ మెడల్ విజేతలు బండారి రమణి, ధరావత్ వెంకన్న రాజబోయిన యాదలక్ష్మీ గవర్నర్ చేతుల మీదుగా పథకాలు అందుకున్నారు. గోల్డ్ మెడల్ విజేతలకు కళాశాల అధ్యక్షులు ఆకారపు హరీష్‌కుమార్, కార్యదర్శి ఆచార్య చిలకమారి సంజీవ, కోశాధికారి చక్కిలం ఉపేందర్, ప్రిన్సిపాల్ సోనబోయిన సతీష్, అధ్యాపకులు, తల్లిదండ్రులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**-ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి గొర్రె ప్రదీప్**

నల్లబెల్లి, జులై 7, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు జులై 9వ తేదిన నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి గొర్రె ప్రదీప్ పిలుపునిచ్చారు. సోమవారం నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం జనరల్ బడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను నేడు అధికారాన్ని చేపట్టిన బిజెపి ఆర్ఎస్ఎస్ మనువాద ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తున్నారని దీని వలన సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం కాకుండా ఎనిమిది గంటల పని దినాల స్థానంలో 12 గంటలు పనిచేయాల్సి వస్తుందని ఇప్పటికీ బిజెపి అధికారంలోకి ఉన్నటువంటి రాష్ట్రాలలో 12 గంటల పని కార్మిక వర్గం చేస్తున్నారని మన పక్కనే ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రభుత్వం పని గంటలను 10కి పెంచడం జరిగిందని దీని వలన కార్మిక వర్గం అని దారపోయాల్సి వస్తుందని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పని నిదాలని తగ్గించే విధంగా చర్యలు తీసుకొని కార్మిక వర్గ హక్కులని కాపాడాలని వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు చెన్నమల మొగిళి, పెసర కుమారస్వామి, కావటి శ్రీనివాస్, కృష్ణంరాజు, కందకట్ల మురళి, దండం రాజేష్, కుసుమ రాజేందర్ కోడూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎం ఆధ్వర్యంలో... :**ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని ఆయా షాపుల సముదాయాల యజమానులకు పంచడంతో పాటు సహకరించాలని స్థానిక సిపిఎం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్, మండల స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శికి సన్మానం

చెన్నారావుపేట, జులై 7, ప్రభాతవార్త



మండలంలోని లింగాపురం గ్రామంలో అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గోవిందు నాగరాజును గ్రామస్తులు సోమవారం ఘనంగా సన్మానించారు. నాగరాజు, రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై తొలిసారిగా గ్రామానికి వచ్చిన నేపథ్యంలో గ్రామస్తులు ఆయనను స్వాగతించారు. పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామీణ ప్రాంతం నుండి జాతీయ స్థాయి వరకు వెళ్లడం ఎంతో గర్వకారణమన్నారు. కాగా స్వాగతం పలికిన గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపి పలు విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు తప్పెట రమేష్, మాందాటి కుమారస్వామి, సొసైటి మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, మాడిశెట్టి మొగిళి, ముత్యాల శ్రీనివాస్, రమేష్, భూపతి కొమురయ్య, తాళ్లపెల్లి స్వామి, పరుషరాములు కుమారస్వామి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస శుద్ధినీటిని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, జులై 7, ప్రభాతవార్త




బాలవికాస ఏర్పాటు చేసిన శుద్ధి నీటిని (మినరల్ వాటర్) ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో బాలవికాస వారి సహకారంతో వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే దొంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు బాలవికాస వారు అందిస్తున్న స్వచ్ఛమైన మంచినీటిని వినియోగించుకోవాలని, బాలవికాస సంస్థ సేవలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొమురయ్య జీవితం కార్మిక వర్గానికి ఆదర్శం

**-బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు**

నర్సంపేట, జులై 7, ప్రభాతవార్త




గుండెబోయిన కొమురయ్య జీవితం కార్మిక వర్గానికి ఆదర్శమని బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు అన్నారు. సోమవారం కొమురయ్య సంతాప సభ బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అధ్యక్షతన వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సమ్మెలు, పోరాటాలు నిర్వహించిన దాంట్లో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పనిచేసిన వ్యక్తి కొమురయ్య అని ఆయన జీవితం ఈ తరం కార్మిక నాయకులకు ఆదర్శమని వారి ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలంటే ఇప్పుడు కార్మిక వర్గ హక్కులపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టడం నిజమైన నివాళులని జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానానికి స్వస్తి పలికి 10 గంటల పని విధానం తీసుకురావడానికి జీవో నెంబర్ రెండును తీసుకొచ్చిందని దీనీని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌టియు న్యూ రాష్ట్ర అద్యక్షుడు మోడెం మల్లేషం, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అమాలి శ్రీనివాస్, తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాఘవులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరు లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, ఏఐటియుసీ జిల్లా డిప్యూటి జనరల్ సెక్రటరీ గుంపెల్లి మునీశ్వర్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, సిఐటియు జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**E-TENDER NOTICE**

E-Tenders are invited for **"PIECE RATE WORKS OF DIFFERENT OPERATION OF PROCESSING AND PACKING OF SEEDS AT AREA OFFICES UNDER REGIONAL OFFICE, SECUNDERABAD".** The Bid may be Seen & downloaded from NSC portal/website https://indiaseeds.enivida.com and www.indiaseeds.com. The last date for submission of Bids is **19.07.2025 at 02.00 P.M. and will be opened on same day at 02.30 P.M.** The detailed terms and conditions can be seen from tender schedule / website. Any changes will be placed only on NSC web-site.

F. No. Engg 11(01)/Rate Contract/
NSC: HYD/25-26
DATED: 07.07.2025

(GAJANAND SINGH)
REGIONAL MANAGER




## ప్రజావాణిలో 14 దరఖాస్తులు

*కాటారం, జూలై 7, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 14 దరఖాస్తులు వచ్చినట్లు కాటారం తహసిల్దార్ ఏ. నాగరాజు తెలిపారు. దరఖాస్తులు వచ్చిన వాటిలో మొత్తం రెవెన్యూ కు సంబంధించినవే అని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కాళేశ్వరం, జులై 7, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, సూరారం, పెద్దంపేట సబ్ స్టేషన్ పరిధిలో నేడు 33 కెవి లైను మర్మతుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుందని సంబంధిత అధికారులు తెలిపారు కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## కోర్టుకు సకాలంలో హాజరు కాకపోవడంతో 14రోజుల రిమాండ్ విధింపు

*కాళేశ్వరం, జూలై 7, ప్రభాతవార్త*

కోర్టుకు సకాలంలో హాజరు కాకపోవడంతో ఓ వ్యక్తిని రిమాండ్ కు తరలించినట్లు కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కోటపల్లి మండలం కొల్లూరు గ్రామానికి చెందిన జంగా రమేష్ రెడ్డిని అరెస్టు చేయగా భూపాలపల్లి కోర్టు అతనికి 14 రోజుల రిమాండ్ విధించడం జరిగిందని తెలిపారు. ఏదైనా కేసులలో కోర్టుకు హాజరు కావాల్సి వచ్చినప్పుడు తప్పకుండా హాజరు కావాలని, లేని పక్షంలో వారిపై చర్యలు విధించడం జరుగుతుందని తెలిపారు.

## కాళేశ్వరంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

*కాళేశ్వరం, జులై 7, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లేతకరి అవినాష్ ఆధ్వర్యంలో మందకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బస్టాండ్ కూడలిలో జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవం రోజున మందకృష్ణ మాదిగ పుట్టినరోజు కావడం మాదిగలు గర్వించదగ్గ రోజని వారు అన్నారు అనంతరం కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లేతకరి మహేందర్, చాకినారపు రాజు, గౌరవ అధ్యక్షులు బెల్లంపల్లి రాజయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లేతకరి రాజయ్య,సారయ్య, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు, మాజీ ఎంపీటీసీ మమత నాగరాజు, కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, రజాక్, అరుణ్, సంతోష్, బీజేపీ నాయకులు బొల్లం కిషన్, తదితరులు పాల్గొన్నారు.



# నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా నిర్లక్ష్యం చేస్తుండ్లు

**కన్నెపల్లి మోటార్లతో వరద ప్రవాహాన్నిఎత్తిపోయచ్చు**

**ఈ ప్రాంత రైతుల గోసను పట్టించుకోని మంథని ఎమ్మెల్యే**

**సర్కారు స్పందించకపోతే పోరాటం తప్పదు**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

*కాళేశ్వరం, జులై 7, ప్రభాతవార్త*



వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రస్తుతం మహారాష్ట్ర నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని కన్నెపల్లి మోటార్ల ద్వారా ఎత్తిపోసే అవకాశమున్న రేవంత్ సర్కార్ నిరక్ష ్యం చేసి, రైతులను మోసం చేస్తుందని, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు కన్నెపల్లి పంపుహౌజ్ ను ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. మేడిగడ్డ బ్యారేజ్ గేట్లు వేసి నీటి నిల్వ చేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటినీ ఎత్తిపోసే అవకాశముందని అన్నారు. జులై 7 వచ్చిన వర్షాలు లేకపోవడంతో గోదావరి పరిహాక ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, కాలువలు నీరు లేక ఎండిపోయి రైతులు వరి నారూ మడులు అలికే పరిస్థితులు కనబడడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ను రేవంత్ సర్కార్ తో కలిసి స్థానిక శాసనసభ్యుడు మంత్రి శ్రీధర్ బాబు నిరక్ష ్యం చేశారన్నారు. మంథని ఎమ్మెల్యే గద్ద తన పిల్లలను తానే చంపుకుని తిన్న చందంగా మంథని ప్రజల పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. అన్నారం, సుందిళ్ళ బ్యారేజ్లను నీరు లేక ఎండిపోతున్న దృశ్యం కనబడుతుందన్నారు. భూగర్భ జలాలు వట్టిపోయాయని, మత్స్య సంపాదకు ఆటంకాలు ఏర్పడ్డాయన్నారు. హరీష్ రావు చెప్పినట్టు గోదావరిలో ప్రస్తుతం ఉన్న నీటిని కన్నె పెల్లి మోటార్ల ద్వారా వాడుకోవచ్చని ,వాటిని వినియోగిస్తే తెలంగాణకు సుమారు 15 జిల్లాలకు నీరు అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ స్పందించి మోటర్లు ఆన్ చేసి నడిపించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం తప్పదన్నారు. ఆయన వెంట నాయకులు మోహన్ రెడ్డి ఉన్నారు.

## ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**-టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్‌రెడ్డి**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో పలు ఆటో డ్రైవర్లతో సిఐ మాట్లాడుతూ ఆటోకి కుడివైపున ఎక్కడం, దిగడం చేయరాదని, మూడు రాడ్స్ వెల్డింగ్ చేయించి ఆక్సిడెంట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లు లైసెన్స్, ఆర్.సి, ఇన్సూరెన్స్ కాగితాలు ఎల్లవేళలా దగ్గర ఉంచుకోవాలని, తద్వారా ఫైన్ నుండి విముక్తి పొందాలని డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై7,ప్రభాతవార్త:*



ఎమ్మార్పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం స్థానిక జగ్జీవన్‌రాం కాలనీలో నిర్వహించగా ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ దండోర ఉద్యమం అన్ని వర్గాల ప్రజలకు దొహదపడిందన్నారు. గత 31సంవత్సరాలుగా అనేకమంది జైలు పాలైయ్యారని, కొందరు మరణించడం కూడా జరిగిందన్నారు. ఆ అమరుల త్యాగ ఫలితమే నేటి ఎస్సిల ఎ,బి,సి,డి వర్గీకరణ అన్నారు. ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో ఎస్సీల ఎబిసి సాదించుకున్నామని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి దామోదర రాజనర్సింహకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పులి శ్రీను, రాధ, సుధారాణి, సతీష్, శ్రీను, నాగరాజు, రవి, బాలకృష్ణ, వీరన్న, ఉపేందర్, సతీష్, బాబు, ప్రవీణ్, సుభద్ర, సంధ్య, రమా, జయ, రజిత, జ్యోతి, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తగా ఉంటేనే భద్రంగా ఉంటాం

**సైబర్ క్రైమ్ నేరాల పాత్ర అప్రమత్తంగా ఉండాలి..**

**సీసీ కెమెరాలు అమర్చుకోవాలి..**

**భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు..**

**నేరేడుపల్లిలో కార్డెన్ సర్చ్..**

**ఎలాంటి పత్రాలు లేని 42 బైకులు సీజ్..**

*భూపాలపల్లి, జూలై 07, ప్రభాతవార్త*

జాగ్రత్తగా ఉంటేనే భద్రంగా ఉంటామని, సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు అన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశానుసారం సోమవారం సాయంత్రం జయశంకర్ జిల్లా భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామంలో స్థానిక పోలీసులు ఆకస్మికంగా కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పత్రాలు లేని 42 బైకులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పి సంపత్ రావు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్ని రంగాల్లో అవగాహన కల్పించుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీసీ కెమెరాలతో నేరాలు నియంత్రణ చేసేందుకు సులభంగా ఉంటుందన్నారు. ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరిగిన నిరంతరం నిఘా నేత్రాల కనుసన్నల్లో ఉంటాయన్నారు. ఇలాంటి వాటిని ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎలాంటి నేరాలు, దొంగతనాలు జరగకుండా ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరు వ్యవహరించాలని ఆయన కోరారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆగ్రహావేశాలకు పోకుండా శాంతియుతంగా ఎన్నికలను జరుపుకోవాలని ఆయన సూచించారు. భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, ఎస్సై సాంబమూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## ఉపాధ్యాయులకు అటల్ టీంకరింగ్ లాబ్స్ నిర్వహణలో శిక్షణ

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జులై 7 :



హనుమకొండ జిల్లాలోని 13 పీ.ఎం. శ్రీ. ఉన్నత పాఠశాలలకు మంజూరైన అటల్ టింకరింగ్ ప్రయోగశాలల నిర్వహణకై ప్రతి పాఠశాల నుండి ముగ్గురు భౌతిక శాస్త్ర మరియు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ( 39 మంది )జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హసన్పర్తి యందు ఏర్పాటుచేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ గా వ్యవహరించిన జిల్లా సైన్స్ అధికారి మరియు అటల్ టింకరింగ్ ల్యాబ్ నూడల్ అధికారి ఎస్ శ్రీనివాస స్వామి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆవిష్కరణ సంస్కృతి మరియు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం ఈ ప్రయోగశాలలు దోహదం చేస్తాయని, ప్రయోగాలు చేయడానికి, స్థానిక, ప్రపంచ సవాళ్లకు వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ఒక కార్య స్థలాన్ని అందించడం ద్వారా భారతదేశాన్ని జ్ఞాన ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చెందించడానికి దోహదపడతా యన్నారు.కోర్సు డైరెక్టర్ గా వ్యవహరించిన హనుమకొండ జిల్లా గుణాత్మక విద్య కోఆర్డినేటర్ డా.బందారు మన్మోహన్ మాట్లాడుతూ ఒక్కో పాఠశాలలో10 లక్షల రూపాయల వ్యయంతో అటల్ టింకరింగ్ ల్యాబ్ ల ఏర్పాటు జరుగు తున్నదని ఇందులో భాగంగా ఆయా పాఠశాలలకు ఇప్పటికే ప్రయోగ పరికరాలను సామాగ్రిని అందజేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు శిక్షణను సద్వినియోగం చేసుకొని తమ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ లను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమానికి వేదిక ఆయన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఇ. సుమాదేవి మాట్లాడుతూ 13 పాఠశాలలకు అందించిన సైన్స్ సామాగ్రిని సక్రమంగా వినియోగిస్తూ విద్యార్థుల్లో 21వ శతాబ్దపు నైపుణ్యాలను పెంపొందింప చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సామాగ్రి పంపిణీ చేసిన కేంద్రీయ బండార్ హైదరాబాద్ సభ్యులు బొక్కసం సతీష్,ఈర్ల అన్వేష్ ,ఈర్ల సుధీర్ లు రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు.

## తెలంగాణ రైతులకు యూరియా కొరత లేకుండా ప్రభుత్వముఅందించాలి

జులై 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

: సోమవారం అఖిలభారత రైతు ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ మండలం తాసిల్దార్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ కి వినతి పత్రం సమర్పించడం జరిగినది . ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ ..హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాకాల సీజను ప్రారంభమై రైతులు విత్తనాలు నాటుతున్నారు, కానీ అందుకు అనుగుణంగా రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు రుణాలు సరియైన రీతిలో అందుబాటులో లేవు, దీని కారణంగా రైతాంగం ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. దీనిపై ఆధారపడిన రైతులను కొంతమంది దళారులు వ్యాపారులు రైతుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసుకుంటున్నారు, అలాగే ప్రభుత్వము గత ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా సమగ్ర వ్యవసాయ రుణ ప్రణాళిక పూర్తిస్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదు. ప్రభుత్వము ఇప్పటికైనా ఈ క్రింది సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు.

## మొహర్రం పండుగ ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి ప్రభాతవార్త జూలై 7

వరంగల్ జిల్లా ఖిరాయపర్తిఖి మండలం కాట్రపల్లిఖి గ్రామంలో....మొహర్రం పండుగ చివరి రోజు అయిన పీరీల ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించి ఖిఖి ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు!! పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారుఈ కార్యక్రమంలో రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ ..జినుగు అనిమి రెడ్డి , ఖిఖి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గారె నర్సయ్య గ్రామ పార్టీ ఇంచార్జి గజావెల్లి ప్రసాద్, ఖిఖి ఫౌండేషన్ ప్రతినిధి ..ఎండీ యూసఫ్, మండల పార్టీ నాయకులు పెద్దగోళ్ళ రాజ్, పోగులకొండ వేణు, కుంట రాంబాబు, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, చందు లక్ష్మన్, గారె నరేష్స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వర్, పార్టీ ముఖ్య నాయకులు గుమ్మడిరాజ్ శ్రీనివాస్, కత్తి సోమన్న, చెన్నబోయిన యాకయ్య, ఎండీ నజర్, ఎండీ ఖలీల్, ముద్రబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ముఖ హాజరుపై రాష్ట్రటెక్నీషియన్ల పర్యటనపలు సూచనలు

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూలై 7:



జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ హనుమకొండ జిల్లాలోని పాఠశాలలను సందర్శించిన సమయంలో పరిశీలించిన సాంకేతిక సమస్యలను గుర్తించడానికి రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ తెలంగాణ కార్యాలయ టీజీ ఆన్లైన్ ముఖ హాజరు సిబ్బంది సుదర్శన్ మరియు ముఖేష్ ఈరోజు హనుమకొండ జిల్లాలోని పలు పాఠశాలలను సందర్శించారు. మూడు ప్రాథమిక పాఠశాలలు(మడికొండ,రాంపూర్, ఎలుకతుర్తి) రెండు ఉన్నత పాఠశాలలు (మడికొండ,రాంపూర్) మరియు టి జి మోడల్ పాఠశాల ఎలుకతుర్తి లను సందర్శించారు. ముఖ హాజరు పరంగా సమస్యలను గుర్తించి ప్రధానోపాధ్యాయులకు వివరించారు. విద్యార్థుల రిజిస్ట్రేషన్ ఏ విధంగా చేయాలి? హాజరు ఎలా తీసుకోవాలి? అన్న అంశాలని డెమోనిస్ట్రేషన్ చేయడం జరిగింది. మధ్యాహ్నం మూడు గంటలకు జూమ్ సెషన్ లో మోడల్ స్కూల్ ఎల్కతుర్తి నుండి లైవ్ గా రిజిస్ట్రేషన్ ఏ విధంగా చేయాలోవివరించారు వీరి వెంట హనుమకొండ జిల్లా ప్రణాళిక సమన్వయకర్త బి మహేష్, ఉప ప్రణాళిక సమన్వయకర్త కె రఘు చందర్ రావు పాల్గొన్నారు. చివరగా ఇంకా హాజరులో తలెత్తున సమస్యలను వాటి పరిష్కారాలను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి వాసంతికి వివరించడం జరిగింది.

## బ్యాగును పోగొట్టుకున్న ప్రయాణికురాలకి తిరిగి అప్పజెప్పిన ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది

జూలై 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



07072025 సోమవారం ఉదయం హనుమకొండ బస్ స్టేషన్ నందు ఒక మహిళా ప్రయాణికురాలు తన యొక్క బ్యాగు పోయినదని ఏడుస్తుండగా తన దగ్గరున్న టికెట్ ఆధారంగా అట్టి బస్సు సిద్దిపేట డిపోకు చెందిన గిఖి36 గి1234 గా గుర్తించిన ఆన్ డ్యూటీ అవుట్సోర్సింగ్ సెక్యూరిటీ గార్డ్ కె. సృజన్ వెళ్లి అట్టి బస్సు ను చెక్ చేయగా లగేజ్ క్యారియర్ నందు లేడీస్ హ్యాండ్ బ్యాగ్ కనిపించినది. అట్టి బ్యాగు తనదే అని ఆమె తెలుపగా అట్టి బ్యాగును హనుమకొండ బస్టాండ్ స్టేషన్ మేనేజర్ ఏపీ కుమార్ వద్దకు తీసుకువెళ్లి బ్యాగ్ చెక్ చేయగా ఆ బ్యాగులో 2520 రూపాయలు, మరియు ఒక బంగారు పుస్తెలతాడు 15 గ్రాములది, తన ఆధార్ కార్డు కలవు. అట్టి ఆధార్ కార్డు ఆధారంగా బ్యాగు ఆమెది అని గుర్తించి అట్టి ప్రయాణికురాలికి స్టేషన్ మేనేజర్ ఏపీ కుమార్ సమక్షంలో ఆ ప్రయాణికురాలుకి అందజేయడం జరిగింది. తనకు తిరిగి బ్యాగులు అప్పజెప్పిన ఆర్టీసీ సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలియజేసింది. ఇట్టి కార్యక్రమంలో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ బాసాని రవి, సెక్యూరిటీ సిబ్బంది భాగ్యలక్ష్మి ౖ, ప్రశాంత్, రాజు, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీ కాలేజ్ విద్యార్థుల బంగారు పతకాల పంట



విద్యా విభాగం హనుమకొండ జూలై 7 :

స్థానిక లాల్ బహదూర్ కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థులు కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో బంగారు పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.అరుణా రావు తెలియచేశారు. కళాశాలకు చెందిన షాజియా అంజమ్, జె.అనిల్, ఎం డి నోమానుద్దీన్, కె. రేవతి, బి.ప్రవళిక, పి.సుష్మా బాబ్జి, ఎన్.శ్రీలేఖ (అలాగే పి.జి. కోర్సులో ఖాతూన్) వివిధ విభాగాలలో బంగారు పతకాలు సాధించారన్నారు. ఎల్. బి కళాశాల అన్ని వసతులను కలిగిఉండి 53 సంవత్సరాల చరిత్ర కలిగి, ఎంతోమంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దినటు వంటి కళాశాలగా పేరు ప్రఖ్యాతులున్న ఈ కళాశాల వసరులను నేటితరం విద్యార్థులు ఉపయోగించు కోవాలని కోరారు. ప్రతిష్టాత్మమక లాల్ బహదూర్ కళాశాల పేరు నిలిపి నందుకు వీరిని అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల మేనేజ్మెంట్ కూడా పథకాలు పొందిన విద్యార్థులను అభినందించారు.

## తెలంగాణ బీజేపీ నూతన రథసారధి కి శుభాకాంక్షలు డాక్టర్ వన్నాల వెంకట రమణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు


జులై 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన



:బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వెంకటరమఅంతర్జాతీయ డాక్టర్స్ కాన్ఫిరెన్స్ లో భాగంగా వారం రోజుల విదేశీ పర్యటన ముగించుకొని సోమవారం హైదరాబాద్, నాంపల్లి లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన ఎన్ రామచందర్ రావు ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపార అనుభవం, నాయకత్వ పటిమ కలిగిన రామచందర్ రావు నేతృత్వంలో బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో మరింత బలపడుతుందని వారి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం కైవసం చేసుకుంటామని, ప్రజా సమస్యల పై వారితో పాటు పోరాడుతమని, వారి వెంట నడిచి పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని డాక్టర్ వన్నాల వెంకట రమణ తెలిపారు. వారి వెంట రాష్ట్ర బీజేపీ కార్యదర్శి కొల్లి మాధవి, ముఖ్య నాయకులు ఉన్నారు.

## షూటింగ్ బాల్ జాతీయ స్థాయికి ఎంపికైన జడ్ పి హెచ్ ఎస్ పల్లగుట్ట విద్యార్థిని

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూలై 7



:స్థానిక జడ్.పి.హెచ్ఎస్ పల్లగుట్టలో 8వ తరగతి చదువుతున్న కోల సాయిప్రియ, గత ఏప్రిల్ 26 నుండి 28 వరకు నారాయణపేటలో జరిగిన సబ్ జూనియర్ షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిందని, ఆగష్టు నెల 9 నుండి బీహార్ లోని గయలో జరగబోయే జాతీయ షూటింగ్ బాల్ పోటీలలో తెలంగాణ రాష్టం తరుపున పాల్గొంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు, జనగామ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి అన్నెపు కుమార్ మరియు జనగామ జిల్లా అధ్యక్షులు ఇనుగాల యుగేందర్ రెడ్డిలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన సమావేశంలో క్రీడాకారిణి సాయిప్రియ, ఫిజికల్ డైరెక్టర్ జె.దేవ్ సింగ్ లను ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ములుగు వార్త

## బిఅర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త:



బిఅర్ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్ లను ఖండించాలని బి అర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు పిలుపు నిచ్చారు. బిఅర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి నిర్బంధించడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను అవినీతిని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం దారుణం అన్నారు. అధికారం రాకముందు ఆరు గ్యారెంటీ ల పేరు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని భయభ్రాంతులకు గురిచేయడం ఏంటని ప్రశ్నించారు. ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా నిరసన గలం కార్యక్రమానికి బి అర్ ఎస్ నాయకులు వెళ్లకుండా అడ్డుకున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉంటుందని తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం నడుచుకోవాలని ఎద్దేవా చేశారు. సల్వాయి గ్రామంలో సుక్క రమేష్ అనే యువకుడు ఇందిరమ్మ ఇళ్లల్లో అక్రమాలు జరుగుతున్నాయని నిజాన్ని నిర్భయంగా సోషల్ మీడియాలో ప్రశించడం తప్పా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రశ్నించిన వారిని చిత్రహింసలు పెట్టి వేధించి ఆత్మహత్యకు కారణమైనటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులును అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సిట్టింగ్ జడ్జి ద్వారా న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షి ంచా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి దర్ర దామోదర్, సీనియర్ నాయకులు వేల్పురి లక్ష్మీ నారాయణ, ముడుంబా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్, గడ్డం వివేక్, శాంతమూర్తి యాదవ్, మాజీ సర్పంచ్లు పూనెం శ్రీదేవి, సూరిబాబు, యూత్ అధ్యక్షులు నాని, బట్ట నాగేందర్, మాంచర్ల నాగేశ్వరరావు, కొప్పుల మల్లికార్జున్, కొప్పుల వినోద్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిట్టిబాబు, బద్ది ఆదినారాయణ , జానకమ్మ, కృపావతి, బొల్లె రామకృష్ణ, మల్లేష్ తదితరులు వున్నారు.

## విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మండల కేంద్రంలోని పోచమ్మ విధిలో నివసిస్తున్న మెట్టు వెంకటేష్ అనే రైతుకు చెందిన రూ.60వేలు విలువ గల పాడి గేదె మృతి చెందింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రోజున గేదెల మందలో వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ స్థంబానికి ఉన్న ట్రాన్స్ పార్మర్ సపోర్ట్ వైర్ కి విద్యుత్ షాక్ రావడంతో పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ప్రభుత్వం తనని ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.



## జాటోత్ హుస్సేన్ నాయక్ కృషి ఫలితమే మొక్కజొన్నకి పరిహారం

### బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్.

### మొక్కజొన్న బాధితులకు అండగా నిలిచింది కాషాయమే

### రైతులు ఆత్మహత్యలు ధర్నా రాస్తారోకోలు చేస్తుంటే మంత్రి సీతక్క ఏమి చేశారు..

### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల కి జిల్లాలో మొక్కజొన్న రైతులను మోసం చేసింది కనిపించలేదా...

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

భారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొత్త సురేందర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సమావేశంలో కొత్త సురేందర్ మాట్లాడుతూ గత నాలుగు నెలల క్రితం రైతులు మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు చేసి మోసపోయిన వారిని పట్టించుకోలేని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



నాగేశ్వరరావు, మంత్రి సీతక్క ఈరోజు మొక్కుబడి మొక్కులతో చెక్కులు రాగనే పంపిణీ చేస్తున్న మంత్రివర్యులు ఇదెక్కడి న్యాయమని అన్నారు. కష్టపడింది రైతులు ధర్నాలు రాస్తారోకోలు చేసింది రైతులు అప్పుడు లేని మానవత్వం బాధలు, ఈరోజు కంపెనీలు చెక్కులు పంపిణీ చేయడానికి చెక్కులను పట్టుకొని స్థానిక మంత్రి సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు రావడం విడ్డూరం అని అన్నారు. గత మూడు నెలల క్రితం వెంకటాపూర్ మండలంలో నకిలీ మొక్కజొన్న విత్తనాలు వేసి మోసపోయిన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూ ఆదివాసి గిరిజన రైతులు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ ఉంటే అది తెలుసుకున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ములుగు జిల్లా వెంకటాపురం రావడం జరిగిందన్నారు. వెంకటాపురం, కన్నాయిగూడెం వాజేడు మండలాలలో ఉన్న రైతులను పరామర్శించి రైతులకు జరిగిన అన్యాయాన్ని అరికట్టడం జరిగిందనీ, నకిలీ విత్తనాలు రైతులకు ఇచ్చినటువంటి బహుళ జాతి కంపెనీలు పై చర్యలు తీసుకొని వారిపై పీడీ యాక్ట్ కేసులు పెట్టి ఎస్టి కమిషన్ ద్వారా తగిన బుద్ధి చెప్పడం జరిగిందనీ, దానితో ఆలోచించిన కంపెనీలు రైతులకు నష్ట పరిహారం అందజేస్తామని కలెక్టర్ కి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఈరోజు స్థానిక మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆ రోజులు రైతులు పడుతున్న కష్టాలు ఆరోజు రైతులు మరణించినా.. వారిని ఎందుకు పరామర్శించలేదన్నారు. ఆరోజు కంపెనీలను రక్షి ంచింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అన్నారు. ఈ కంపెనీ ఇచ్చిన చెక్కులను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినట్టుగా పేరు చెప్పుకుంటుంది మీకు దమ్ము ధైర్యం ఉంటే రాష్ట్ర ప్రభుత్వం నుండి అదనంగా మొక్కజొన్న వేసి మోసపోయిన ప్రతి రైతు కుటుంబాలకు లక్ష రూపాయల నష్టపరిహారాన్ని అందించాలన్నారు. మొక్కజొన్న రైతులు కష్టంలో ఉన్నప్పుడు భరోసా ఇచ్చింది ఝాటోత్ హుస్సేన్ నాయక్ కాదా అని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు అసలైన లబ్ధిదారులకు రాలేదని ప్రశ్నించిన రమేష్ ను చంపిన ఘనత కాంగ్రెస్ పార్టీది కాదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలతో ప్రభుత్వం నడుస్తుందని అన్నారు.

## సర్కార్ బడికి పోయేదెలా..చినుకు పడితే చిత్తడే

### బురదల్లో విద్యార్థుల అడుగులు

### విద్యార్థులకు తప్పని తిప్పలు

### పట్టించుకోని మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో అధిక అడ్మిషన్స్ పొందింది.. అలాంటి ప్రభుత్వ పాఠశాలకు మక్కువ చూపుతున్న పేద విద్యార్థులు తమ పాఠశాల లోపలికి వెళ్లాలంటే కంగుతింటున్న ఘటన ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వర్షం పడితే పాఠశాల లోపలికి ప్రవేశం లేదు అంటూ బురద ప్రత్యేకంగా పాఠ్యం చెబుతోంది.. పాఠశాల లోపలికి వెళ్లాలంటే ముందు బురదను దాటి వెళ్ళాలి. ఈ క్రమంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులు బురదలో జారిపోయి పడిన



దాఖలాలు ఉన్నాయి. ఈ విషయం తెలిసిన సంబంధిత అధికారులు, మండల విద్యాధికారి ఉండి లేనట్టే అన్నట్లు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. చినుకు పడితే చిత్తడేచినుకు పడిందంటే చాలు చిత్తడి అవుతుంది ప్రభుత్వ పాఠశాల. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వర్షం పడితే గ్రౌండ్ అంతా బురదమయంగా మారుతుంది. దీంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. ఈ సమస్యపై ఇప్పటి వరకు పాఠశాల యజమాన్యం కానీ మండల విద్యాధికారి కానీ జిల్లా విద్యాధికారి కానీ పట్టించుకోవడం లేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. అడ్మిషన్ల కోసం బడి బాట కార్యక్రమాన్ని చెప్పట్టే ఉపాధ్యాయులు వారి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు కనీసం స్వాగతం పలికే పాఠశాల ఆవరణ బాగుండదా..? అని చిన్న చూపుచూస్తున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు దీనిపై ఎలాంటి స్పందన లేకుండా మౌనంగా ఉన్నప్పుడు పేద విద్యార్థులకు మీరు ఎలాంటి నమ్మకం, భరోసా ఇస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు. పత్తాలేని సంబంధిత అధికారులుమండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఆవరణలో వర్షం పడితే చాలు ప్రతి ఒక్కరికి గుర్తొచ్చేది బురద.. విద్యార్థులు గేటు దాటి లోపలికి ఎలా వెళ్లాలో అర్థం కాదు. అలాంటి బుదదలో ఎంతో మంది విద్యార్థులు కాలు జారి కింద పడిపోయిన ఘటనలు ఉన్నాయి. అయినా కూడా ఏ రోజు కూడా ఎలాంటి అధికారులు స్పందించలేదు. ఎప్పుడు కూడా పాఠశాల సమస్యలను, గ్రౌండ్ సమస్యలను, టాయిలెట్ సమస్యల విషయంలో ఏ అధికారి కూడా స్పందించి సమస్యను పరిష్కరించని దాఖలాలు లేవు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులకు బురద సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

### పత్రిక పాత్రికేయులకు

### ఘనంగా సన్మానం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్ వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దోమ్మటి రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్, మండల ఇంచార్జ్ కల్లెపెల్లి రమేష్ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిపెట్టిన రిజర్వేషన్ ఫలాలు ఎస్సీ లోని 59 కులాలకు వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం పంచాలని డిమాండుతో మందకృష్ణ మాదిగ 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ప్రారంభమైన దండోరా ఉద్యమం జిల్లాలు, మండలాలు, రాష్ట్రాలు దాటి భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీలను ఏ బి సి డి లు గా వర్గీకరించుకోవచ్చని సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్ర షూట్ తీర్పు ప్రకారం రాష్ట్రంలోని రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఏబిసిడి వర్గీకరణ అమల్లోకి వచ్చిందని, ఈ వర్గీకరణ పోరాటం గతం 31 సంవత్సరాలుగా జాతి హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం పోరాడుతూ సమాజంలోని అన్ని వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసి ఎన్నో విజయాలు సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి దక్కుతుందని అన్నారు. వికలాంగులు, వృద్ధులు, వితంతుల పెన్షన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులకు ప్రమోషన్లు, రిజర్వేషన్లు రేషన్ కోట పెంపుదల, ఇతర అనేక డిమాండ్లు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సాధించిన విజయాల గురించి వివరించారు. అనంతరం పత్రిక పాత్రికేయులను మరియు 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహాయ సహకారాలు అందించిన పెద్దలకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోపాత్రికేయులు బానోత్ యోగి, ఆలుగొండ రమేష్, దేశిని మహేందర్, నాయకులు గడ్డమీది భాస్కర్, బోడ తులసమ్మ, గడ్డమీది రాజమౌళి, మామిడి సురేష్, మైస సంపత్, వేల్పు అనిల్, బోడ రాజమౌళి, బొమ్మడి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దు

విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నాం.
లక్ష ఐదు కోట్ల రూపాయలతో రైతులకు సంక్షేమ ఫలాలు.
కర్రె గుట్టలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం.
జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే రైతులకు నష్ట పరిహారం.
పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత,
వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.
ఇందిరమ్మ పాలనలో దళారీ దందా ఉండదు.



**ప్రభాత వార్త వాజేడు** నకిలీ విత్తనాలతో రైతులు మోసపో వద్దని, విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలాల్లో 1521 ఎకరాల్లో మొక్కజొన్న వేసి పంట నష్టపోయిన 671 రైతులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి, తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడీఏ పి.ఓ.చిత్ర మిశ్రా లతో కలిసి 3 కోట్ల 80 లక్షల 97 వేల 264 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులందరికీ ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని, రాష్ట్రంలోని రైతులకు లక్ష అయిదు కోట్ల రూపాయలు అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని అన్నారు. రైతులు విత్తనాలతో మోసపోకుండా రాష్ట్రంలో విత్తన చట్టాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. ఆదివాసీల జీవన విధానంలో మార్పు రావడానికి మంత్రి సీతక్క ప్రజా జీవితాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని, ప్రైవేటు కంపెనీల యజమానుల మెడలు వంచి రైతులకు నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల కృషి ఎన్నటికీ మరువలేమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలను అమలు చేస్తున్నదని, గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పర్యటక ప్రాంతాలు ఉన్నాయని, రానున్న రోజులలో కర్రెగుట్టలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఐదు నెలల పోరాట ఫలితంగా నేడు రైతులు ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్ట పరిహారం పొందుతున్నారని, ఇది చరిత్రలోనే నిలిచిపోతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పలుసార్లు సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రైవేట్ కంపెనీలను ఒప్పించడంలో విజయం సాధించ్చారని హర్షం వ్యక్తం చేశారు. పలు ప్రాంతాలలో లారీల సమస్య అధికమైందని సమస్య పరిష్కారం కోసం జిల్లా పోలీసు యంత్రాంగం తో చర్చించడం జరిగిందని, అవసరాలను దృష్టిలో ఉంచుకొని పలువురు మోసానికి గురి చేస్తారని తెలిపారు. దళారీ వ్యవస్థ రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బదులు కావాలని పిలుపు నిచ్చారు.చాలా కష్టపడి పనిచేశారని కలెక్టర్ దివాకర టి.ఎస్.ని అభినందిచారు.ఐదారు కంపెనీల వారందరిని ఒప్పించి నష్టపరిహారం చెల్లించేలా చేశామని, సీడ్ రైతులు కంపెనీలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనుమతులు ఉన్న కంపెనీలతోనే ఒప్పందాలు చేసుకుని కలిసి పనిచేయాలని అన్నారు. నష్టపోయి ఏ ఒక్క రైతు సూసైడ్ చేసుకోవద్దనీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక స్కీమ్ లు తెస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, భరోసా, సన్నాలకు బోనస్ లాంటివి తెచ్చిందని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దనీ రైతులని మోసం చేసి ఆర్గనైజర్లు బాగా సంపాదించుకున్నారని తెలిపారు.ట్రైబల్ ఎమ్మెల్యేలంతా సీఎం ను కలిసి మా ప్రాంతంలో అదనంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరితే అదనంగా మంజూరు చేశారని అన్నారుఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయం, రైతు సంక్షేమ కమిటీ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ విత్తనం పై రైతుకు హక్కు ఉంటుందని దానిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతుల సంక్షేమ కమిషన్ సభ్యులు మరికాంతి భవాణి, రాములు నాయక్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, కె.వి. నర్సింహా రెడ్డి, మాజి ఎంఎల్సి బాల సాని లక్ష్మీనారాయణ, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నియంతృత్వ పాలన కు తేరలిపిన కాంగ్రెస్

రేవంత్ రెడ్డి పాలన రావణ రాజ్యం
అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను ఆపలేరు
శాంతియుత ఆందోళనలనను
అడ్డుకోవడం పోలీసుల అప్రజాస్వామికము
అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం :
ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు
కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం :** నియంతృత్వ పాలనకు కాంగ్రెస్ తెరలేపిందని రేవంత్ రెడ్డి పాలన రావణ రాజ్యం ను తలపిస్తుందని ములుగు జిల్లాలో మంత్రి సీతక్క ఎమర్జెన్సీ ని గుర్తు చేస్తుందని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు (లక్ష్మణ్ బాబు) అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం ప్రశ్నించే గొంతుకలపై దాడులకు నిరసనగా మరియు పాత్రికేయులపై భౌతిక దాడులకు నిరసనగా శాంతియుత వాతావరణం లో నిరసన కార్యక్రమాన్ని తెలియ జేయడానికి బయలుదేరుతున్న ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబును ముందస్తుగా హౌస్ అరెస్టు చేయడం మరియు బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడంతో నాయకులు కార్యకర్తలు నిరసన ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లా డుతూ అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను ఆపలేరని శాంతియుత ఆందోళన అడ్డుకోవడం పోలీసుల ఆ ప్రజాస్వామ్యకమని అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు ములుగు నియోజక వర్గంలో సీతక్క అనుచరులు చేస్తున్న ఆగడాలను ఖండిస్తుంటే ఎదురు దాడి చేయడం కాంగ్రెస్ కే చెల్లిందన్నారు రాష్టంలో రేవంత్ రెడ్డి పాలన రావణ రాజ్యంను మరిపిస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కాకుండా ప్రజా వ్యతిరేక పాలనకు శ్రీకారం చుట్టిందన్నారు . పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తా అని పార్లమెంటు సాక్షిగా వ్యాఖ్యలు చేయడం తప్ప రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ పరిరక్షించేది ఏమీ లేదని రాజ్యాంగంలో పౌరులకు నిరసనలు ధర్నాలు రాస్తారోకోలు శాంతియుత వాతావరణం లో చేసుకునే అవకాశాన్ని హక్కును రాజ్యాంగం కల్పించిందని ఆ హక్కును ఆ అవకాశాన్ని కాంగ్రెస్ పాలనలో ములుగు జిల్లాలో నియంతృత్వ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ ప్రకటించి పౌరుల యొక్క ప్రాథమిక హక్కులకు విధులకు భంగం కలిగిస్తుందని పత్రిక స్వేచ్ఛను కూడా హరిస్తున్నారని మండిపడ్డారు .శాంతియుత వాతావరణం లో ర్యాలీ తీయడానికి వెళ్తున్న వారిని హౌస్ అరెస్టు చేయడం పోలీసు వారి యొక్క హేమమైన చర్య అని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై ప్రశ్నించిన చుక్క రమేష్ ఆత్మహత్యకు కారకులైన సీతక్క అనుచరులపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు జిల్లాలో అక్రమ ఇసుక రవాణా దందా, నిరుపేద ఆదివాసి గుడిసెల కూల్చివేతలను నిలిపివేయాలని ఉన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసునీల్ కుమార్, కాకులమర్రి ప్రదీప్ రావు సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి ,తాడూరి రఘు , కునూరు అశోక్ గౌడ్ ,రామ్ నరసయ్య, కుమ్మరి చంద్రబాబు, గండేపల్లి నరసయ్య జాడిబోజారావ్, సిద్ధం శెట్టి లక్ష్మణరావు తుక్కానీ శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




## ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది : మంత్రి సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** సోమవారం ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామంలో సోమవారం అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణము అంచనా విలు 55.00 లక్షల పనులను, ఎన్ హెచ్ 163 చిన్నబోయినపల్లి నుండి పెద్ద వెంకటాపూర్ వరకు ఒక కోటి 60 లక్షల నిధులతో బిటి రోడ్డు నిర్మాణం, షాపల్లి గ్రామంలో 70 లక్షల నిధులతో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణం పనులను మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలసి శంకుస్థాపన చేశారు.చిన్నబోయిన పల్లి నేషనల్ హైవే రోడ్డు మార్గంలో వనమహోత్సవంలో భాగంగా కలెక్టర్ తో కలసి మంత్రి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అన్నారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయుటకు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అందరు ఈ బృహత్తర కార్య క్రమంలో భాగస్వాములై ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. దహలవారిగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీర భద్రం,మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాఠశాలలు ప్రారంభం

మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాతవార్త,** ఏజెన్సీ వెంకటాపురం మండలంలో నూతన పాఠశాలలు మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ ప్రారబించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడారు.వెంకటాపురం మండలంలో యోగితా నగర్,శాంతి నగర్, మోట్లగూడెం ,యాకన్నగూడెం గ్రామాలలో నూతన ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించడం జరిగిందన్నారు.నూతన పాఠశాలల కార్యక్రమంనకు ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు,గ్రామ పెద్దల సహకారంతో ప్రారంభించినట్లు తెలిపారు.ఆయా గ్రామాల్లో ప్రారంభించిన పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించినట్లు గ్రామస్థులకు తెలిపారు.పాటశాలలకు కావలసిన మోలిక సౌకర్యాలు కల్పనకు గ్రామస్థులు సహకారం అందించాలన్నారు.యోగితానగరం పాఠశాల కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోర్స నరసింహ మూర్తి విద్య పై ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు.పాఠశాలలు ప్రారంభం అయిన గ్రామాల్లో గ్రామ ప్రజలు వారిగ్రామానికి పాఠశాల మంజూరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.పాఠశాలల ప్రారంభ కార్యక్రమంలో లక్ష్మీ నగరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె రవీందర్, అలుబాక కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు డి వెంకటరావు,క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ రాంబాబు, నర్సింహులు, రాజారావు, ఉపాధ్యాయులు సూర్య నారాయణ, స్వరూప, భుజంగరావు, చందన,కాఫెడ్ స్వచ్చంద సంస్థ నిర్వాహకులు,గ్రామ పెద్దలు, యువత, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. సోమవారం శుభాష్ నగర్ సమ్మక్క సారక్క జిల్లా మహిళా సమాఖ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకుమహిళా శక్తి సంబరాలు కార్యక్రమాలు వారం రోజులు పాటు జరపాలని నిర్ణయించారని తెలిపారు. మహిళా శక్తి



సంబరాలు మహిళల నైపుణ్యాలను ప్రదర్శించే అద్భుత వేదిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణతో మహిళా సాధికారతకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక మహిళలకు వ్యాపారాలు నిర్వహణ, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అందులో సెర్ప్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు మహిళలు సాధించిన ప్రగతి మరియు మహిళా శక్తి కార్యక్రమంలో ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఫిష్ ఔట్ లెట్, మహిళా శక్తి, బస్సులు, సౌర శక్తి ప్లాట్లు ద్వారా విద్యుత్ సరఫరా, పెట్రోల్ బంకులు, వ్యవసాయ పనిముట్లు, పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ తయారు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతులు మొదలగు కార్యక్రమాలను మహిళల ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల సాధికారత అన్ని సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలను చైతన్యం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి త్రి, డిఆర్డీఓ బాల కృష్ణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ముదురుకోళ్ల సరిత తదితరులు పాల్గొన్నారు.

# చెర్వుకట్టను మిని ట్యాంక్ బండ్‌లా తయారు చెద్దాం

**ఎస్సారెస్పీ నీటితో నింపెందుకు**

**ప్రణాళికలు ఇవ్వండి**

**పలు శాఖల అధికారులతో సమీక్ష**

**జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు**

**జాటోతు హుస్సేన్‌నాయక్**

నెల్లికుదురు,జులై 7, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పెద్ద చెర్వును మిని ట్యాంక్‌బండ్‌లా తయారు చేసి, టూరిజం ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని సంభందిత అధికారులకు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ సూచించారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన నెల్లికుదురు..రామన్నగూడెం ఉమ్మడి పెద్దచెర్వు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...పెద్ద చెర్వు ఎప్పుడు నీటితో కళకళలాడే విదంగా చెరువులోకి నీటిని వచ్చే



విదంగా ఎస్సారెస్పీ కాలువ ద్వార ఫీడర్‌చానల్ ఏర్పాటు చేసి నీరు తరలించే విధంగా త్వరగా ప్రతిపాధనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు, చెరువు కట్టను ట్యాంక్ బండ్‌లా తయారు చేసి, టూరిజం ప్రదేశంగా తయారు చేయాలనే అలోచనతో నేడు ఈ చెరువును పరిశీలించడానికి వచ్చామన్నారు. ప్రస్తుతం జులైలో కూడ చెరువులో చుక్కనీరు లేకపోవడం బాదకరమని దీనితో రైతుల పంటలు ఏలా పండుతాయని, చెరువును నీటితో నింపేందుకు తక్షణమే ప్రతిపాదనలు తయారు చేయాలని ముఖ్యంగా స్దానిక తహశీల్దార్ టీం లీడర్‌గా ప్రత్యేక చొరువ చూపి నివేదికలు అందించాలని తహశీల్దార్ నరేష్‌కు సూచించారు. అనంతరం రెవిన్యు, ఎన్‌ఎచ్ హైవే, విద్యుత్ సమస్యలపై సంబందిత అధికారులతో మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజల విద్యుత్ సమస్యలు, రోడ్లతోపాటు పలు అంశాలపై సమిక్ష నిర్వహించగా మాజీ రత్తిరాంత ఒడ ఎంపిటీసి, బిజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోతు మదన్‌లాల్ ఎన్‌ఎచ్ హైవే విషయంలో మండలంలో ఏలాంటి పనులు జరుగలేదని, నిధులు ఏలా మంజురైయ్యాయని పిర్యాదు చేయడంతోపాటు త్వరగా పనులను జరిగేలా చర్యలు తీసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్దానిక తహశీల్దార్ చంద నరేష్, ఎంపిడిఓ బాలరాజు, ఎంపిఓ పద్మ, సాగునీటి పారుదల, ఐటిడిఏ, పంచాయతీ రాజ్ అధికారులు డిఈ రామదాస్, ఏఈ వాసం ఎర్రయ్యలతోపాటు బిజెపి మండల అద్యక్షులు చందుకుమార్, నల్లాని పాపారావు, కుక్కల ఐలయ్య, సురేష్‌లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో రెవెన్యూ, టిఎస్ఎండిసి, ఇరిగేషన్, పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, భూగర్భ జల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఉచిత ఇసుక రవాణాలో అక్రమాలకు తావు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ఇసుక రీచ్ లను గుర్తించి జియో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న లబ్ధిదారులకు ఇసుకను అందించేందుకు రవాణా జరిగే కిలోమీటర్ల దూరాన్ని బట్టి రవాణా ఛార్జీలను నిర్ణయించాలని తెలిపారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇసుక రీచ్ ల అనుమతుల కోసం నివేదికలు అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం మన ఇసుక వాహనం మొబైల్ యాప్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అధికారులతో కలిసి పరిశీలించి మన ఇసుక వాహనం అనే మొబైల్ యాప్ తీసుకురావడం వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులతో చర్చించారు. అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, టిజీఎంఐడిసి, ఇరిగేషన్, పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజావాణిలో సమస్యలపై ప్రజలు సమర్పించిన దరఖాస్తులను ఆయా సంబంధిత శాఖ అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల వద్ద నుండి 58 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీకరించిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ గ్రీవెన్స్‌డే లో ఆర్డిఓ గోపిరామ్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమంత నాయక్, డిఆర్‌డిఓ వసంత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి కార్యకలాపాలపై కలెక్టర్ సమీక్ష

**-ఎన్‌ఎఫ్‌బీఎస్ ప్రగతి సాధించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, జూలై 7 ప్రభాతవార్త :



పలుఅభివృద్ధి కార్యకలాపాలపై కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సోమవారం సమీక్షించారు. ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ కుటుంబ లబ్ది పథకం(ఎన్ఎఫ్‌బీఎస్) ప్రగతి సాధించాలన్నారు. ఈనెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో మహిళ సమాఖ్య సమావేశాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కళాజాతను ఉపయోగించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు అందజేస్తున్న ఇసుక జి.పి.ఎస్. సిస్టం ద్వారా నేరుగా లబ్ధిదారుడికే అందచేయాలని తెలియజేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను వెంటనే ప్రారంభించి ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. వందశాతం ఫిట్టింగ్ లక్ష్యాలను సాధించాలన్నారు. వన మహోత్సవంలో మొక్కలు నాటేందుకు వి.ఐ.పి. పర్యటనలకు ప్రాంతాలను గుర్తించి సిద్ధంగా పెట్టుకోవాలని, అదేవిధంగా స్కూలు, అంగన్వాడి, పీహెచ్సీ లలో మొక్కలను విస్తృతంగా నాటించాలన్నారు. అదేవిధంగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను నిర్వహించి సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా జ్వరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. అధికారులు కార్యాలయ సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి బయోమెట్రిక్ హాజరును తప్పనిసరిగా వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జిల్లా ప్రజావాణిలో 63 దరఖాస్తుల స్వీకరణ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులు, సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 63 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రజావాణి దరఖాస్తులతో పాటు ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం లోపు పరిష్కరించి, పరిష్కార నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం వల్ల ప్రజావాణి కార్యక్రమ లక్ష్యం నెరవేరదని కలెక్టర్ అన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమ ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి త్రి, అన్ని శాఖల జిల్లా అధికారులు తడితరులు పాల్గొన్నారు.



## బలాక విజయ మాత అవతారంగా శ్రీ భద్రకాళి

### 12వ రోజుకు చేరుకున్న శ్రీ భద్రకాళి శాకాంబరి ఉత్సవాలు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్స వములు పన్నెండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం 0500లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట తిథిమండల దేవతా యజనంలో భాగంగా కాళ క్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్స వ మూర్తులలో ఇచ్ఛాశక్తిని "బలాకా" గాను షోడశీ క్రమాన్ననుసరించి జ్ఞానశక్తిని "విజయామాత" గాను అలంకరించి పూజారాధనలు జరిపారు. దశమహావిద్యలలో అద్యవిద్యయైన కాళ సపర్యా క్రమంలో ద్వాదశికి అధిదేవత బలాకా. ఈ బలాకా అమ్మవారు భద్రకాళి అమ్మవారి భక్తుల యొక్క శత్రువులపై పిడుగుల వర్షాన్ని కురిపించి శత్రు నాశనం చేస్తుంది. విజయా అమ్మవారి భద్రకాళీ భక్తులకు విజయాన్ని ప్రసాదిస్తుంది. కావున భక్తులు బలాకా అమ్మవారిని విజయా అమ్మవారిని శత్రునాశనం మరియు విజయప్రాప్తి కోసం ఆరాధిస్తారు. ఉత్స వాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆలయ కమిటీ ధర్మకర్తలు, ఈవో శేషు భారతి తదితరులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## టీబీ రహిత జీపీలుగా ప్రకటించాలి

### - టీబీ రహిత సమాజంకోసం వైద్యాధికారులు కృషిచేయాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



టీబీ రహిత గ్రామపంచాయతీలుగా (జీపీ) ప్రకటించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో టిబి ముక్త్ భారత్ అభియాన్‌తో పాటు ఎన్సిడి ప్రోగ్రాం అమలుతీరును జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునరావుతో కలిసి పిహెచ్‌సి, సబ్ సెంటర్స్, డాక్టర్లు వైద్య సిబ్బందితో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాను టీబీ రహిత సమాజం కొరకు వైద్య అధికారులు కృషి చేయాలన్నారు. హాస్పిటల్ కు వచ్చే పేషంట్లను పరిశీలిస్తూ అనుమానితులకు పరీక్షలు నిర్వహిస్తూ టీబీ కేసులను గుర్తించాలన్నారు. టీబీ కేసులను గుర్తించేందుకు వైద్య పరీక్షల లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ప్రధాన అజెండాగా పెట్టుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టీబి పై పట్టు సాధించేందుకు సమూలంగా నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నందున వైద్యాధికారులు సిబ్బంది టీబీ అనుమానితులను గుర్తించడంలో పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. అవసరమైన చోట క్యాంపులు నిర్వహించాలని, తద్వారా కేసులను నమోదు చేయవచ్చునని అన్నారు. టీబీ పై సబ్ సెంటర్ల వారీగా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలన్నారు. ప్రతీరోజు సమీక్షించుకుంటూ టీబీ రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఇతర పరీక్షలకు వచ్చిన పేషెంట్లకు కూడా టీబీ పరీక్షలు చేయాలన్నారు. మైన్స్, హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ లలో వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఆ వైపుగా దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా ఎన్సీడీ వ్యక్తి పీహెచ్ సి కి వస్తే వివరాలను అప్డేట్ చేయాలని, రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రులలో కాన్పుల సంఖ్య పెరగాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. మారుమూల ప్రాంతాలలో ప్రసవాలపై దృష్టి సారించాలని నిరుపేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సదుపాయాలు అందించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పిహెచ్సి సబ్ సెంటర్ల డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషిచేయాలి

### - ఉన్నతపాఠశాలకు పూర్వ విద్యార్థి హరిచరణ్‌రాజ్ భారీ విరాళం

### - ఘనంగా సన్మానించిన డీఈవో భోజన్న

బచ్చన్నపేట, జూలై 7 (ప్రభాతవార్త) :

చదువుకున్న బడిపట్ల మమకారంతో విరాళాలు ఇవ్వడం హర్షనీయమని జనగామ జిల్లా డీఈవో భోజన్న అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ప్రధానో ఉపాధ్యాయులు అధ్యక్షతన సమావేశం జరగగా పూర్వవిద్యార్థి హరిచరణ్ రాజు, తన తండ్రి రాఘవ రాజు జ్ఞాపకార్థం రూ. 2.50 లక్షలతో సోమవారం సమావేశం వేదిక స్టేజిని డీఈవో ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గల దాతలు గుడులకు ఇచ్చిన విరాళాలు బదులకు ఇవ్వడం లేదన్నారు. బడులకు చదువుకున్న చదువు నేర్పిన బడిపట్ల పూర్వ విద్యార్థులు ఆర్థికంగా విరాళాలు అందించాలన్నారు. ఈ పాఠశాలకు పూర్వ విద్యార్థి హరిచరణ్ రాజు గతంలో గతంలో వాటర్ ట్యాంకుకు 40వేలు, సైన్సు ల్యాబ్ కు 50వేలు, స్టేజ నిర్మాణానికి రూ.2 లక్షలు విరాళంగా అందించడం హర్షనీయమన్నారు. ఇలాగే ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు దాతలుగా జ్ఞానప్రదాతలుగా పాఠశాల అభివృద్ధి కోసం తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. దాతలు పుస్తకాలు, నోట్‌బుక్‌లు, పెన్నులు, పెన్సిల్‌లు, ఇతర విద్యా సామగ్రిని పాఠశాలకు విరాళంగా ఇవ్వవచ్చన్నారు. అలాగే, ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, ఇతర వస్తువులను కూడా అందించవచ్చన్నారు. దీంతోపాటుగా సేవా సహాయం గా దాతలు తమ నైపుణ్యాలను ఉపయోగించి పాఠశాలలకు సహాయం చేయవచ్చు. ఉదాహరణకు, ఉపాధ్యాయులుగా పాఠాలు చెప్పడం, పాఠశాల భవనాలకు మరమ్మతులు చేయడం, మొక్కలు నాటడం వంటివి చేయవచ్చు. జ్ఞాన సహాయంగా దాతలు తమ అనుభవం, నైపుణ్యాల ఆధారంగా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయవచ్చు, వృత్తివిద్యలో సహాయం చేయవచ్చు. ప్రచారసహాయంగా దాతలు పాఠశాల గురించి అవగాహన కల్పించడానికి, మరిన్ని విరాళాలు సేకరించడానికి మీడియా లేదా ఇతర మార్గాల ద్వారా ప్రచారం చేయవచ్చు, ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహాయం ఎంతో అవసరం. ఈ సహాయం ద్వారా పాఠశాలల విద్యార్థులు మెరుగైన వాతావరణంలో చదువుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, దాత హరిచరణ్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు పృథ్వీరాజ్ , మల్లారెడ్డి , నరసింహారెడ్డి, నిర్మల, జీవనకుమారి, పద్మజ, విజయలక్ష్మీ, పూర్వ విద్యార్థులు యాదగిరి, మురళి పలువురు పాల్గొన్నారు.






## దళితుల హక్కులను కాపాడుదాం

### ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు మేకల నరేష్

నడికూడ, జూలై 7,(ప్రభాతవార్త):ఎమ్మార్పీఎస్



వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని నడికూడ మండలం కొకొండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు మేకల నరేష్ మాట్లాడుతూ దళితుల హక్కులను కాపాడేందుకు ఎమ్మార్పీఎస్ ఎన్నో పోరాటాలు చేసిందని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ దళిత ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కుడా చైర్మన్ ను కలిసిన వైస్ చైర్మన్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ( కుడా) చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి నీ కుడా వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం హనుమకొండ లోని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. బల్దియా కమిషనర్ గా పనిచేస్తున్న చాహత్ బాజ్ పాయ్ ను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కుడా వైస్ చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఇటీవల కూడా వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలి సారి గా వైస్ చైర్మెన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## రాష్ట్ర గవర్నర్ ను కలిసిన నగర మేయర్, కమిషనర్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



కాకతీయ విశ్వవిద్యాలయ 23 వ స్నాతకోత్స వ వేడుక లో పాల్గొనడానికి సోమవారం హనుమకొండ కు చేరుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ ను నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి , కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లు ఎన్ ఐ టి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## కర్తవ్య నిర్వాహణలో పారదర్శకత కొనసాగించాలి

### -డీసీపీ అంకిత్‌కుమార్

నల్లబెల్లి, జూలై 7, (ప్రభాతవార్త

పోలీస్ శాఖలోని ఉద్యోగులు, కర్తవ్య నిర్వాహణలో ప్రజలు అందుబాటులో ఉండి వారి సమస్య పట్ల పరిష్కారం కోసం పారదర్శకంగా వ్యవహరించాలని ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్టేషన్‌ను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కార్యాలయ పరిసరాలను పరిశీలించడంతో పాటు రిసెప్షన్ కౌంటర్, లాకప్ గది, స్టోర్ రూమ్‌లు పరిశీలించి



వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పోలీసులు చూడాలని ఆయన ఆదేశించారు. పోలీస్టేషన్‌కు వచ్చే బాధితులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా రిసెప్షన్ కౌంటర్‌లోనే వారు చేసే ఫిర్యాదుకు అనుగుణంగా రశీదును అందజేయడంతో పాటు చట్టాలకు సంబంధించిన విషయాలపై బాధితులకు అవగాహన కల్పించాలన్నారు. ఎలాంటి రాజకీయాలకు తలొగ్గకుండా చట్టం తన పని తాను చేసుకునే విధంగా పోలీసులు వ్యవహరించాలని ఆయన సూచించారు. వీరి వెంట గ్రామీణ సిఐ సాయిరమణ, స్థానిక ఎస్ఐ వి.గోవర్ధన్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నోట్‌పుస్తకాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## - మునిశ్వరానంద స్వామీజీ



**తరిగొప్పుల, జూలై 7 (ప్రభాతవార్త):** తరిగొప్పుల మండల కేంద్రంలో భారత సేవాశ్రమ సంఘం సౌజన్యంతో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 1100 వందల మంది విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల (పి.ఎం శ్రీ)లో నోటు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ రామారావు, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత సేవాశ్రమ సంఘం తరపున మునీశ్వరానంద స్వామి ఇంతటి మహత్తర కార్యక్రమం చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ తరిగొప్పుల మండలం తీసుకురావడం వలన మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుస్తుంది అన్నారు. ప్రతి విద్యార్థి శ్రద్ధగాచదివి పైస్థాయిలకు ఎదిగి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ఇప్పుడు ఉన్న ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు ఎందరో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే అన్నారు. భారత సేవాశ్రమ సంఘం చైర్మన్ మునిశ్వరానంద స్వామీజీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం తరిగొప్పుల మండలంలో చేయడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ పుస్తకాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సెల్ ఫోన్ కు దూరంగా ఉంటూ విద్యకు దగ్గరగా ఉండాలని విద్యార్థి దశ అనేది భవిష్యత్తుకు ఒక పునాది లాంటిది అని ఈ సమయంలో తీసుకునే నిర్ణయాలు మీ జీవితాలను ప్రభావితం చేస్తాయని, ఈ విలువైన సమయాన్ని చదువు కొరకు ఇప్పుడు ఉపయోగిస్తే ముందు తరం ఎంతో మంచి స్థాయిలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జానకి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ నాయక్, ఏ ఎస్ ఐ రాజయ్య, అప్ప స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ బొట్టు రమేష్, గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి, టీజేయు ప్రధాన కార్యదర్శి రాజేష్, యాదాద్రి భువనగిరి అధ్యక్షుడు షానూర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్, కార్యదర్శులు చిలువేరు మహేందర్, సౌంటెక్క కుమార్, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు,తరిగొప్పుల జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# పెంచిన పెన్షన్ వెంటనే ఇవ్వాలి

**బచ్చన్నపేట, జూలై 7 (ప్రభాతవార్త):** పెంచిన వికలాంగుల పెన్షన్ 6వేలు వెంటనే ఇవ్వాలిని, వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేసి, జిల్లాలో టీసీపీసీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతోపాటు జిల్లాలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు వికలాంగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎన్పిఆర్డి జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాము కుంట్ల చందు, బిట్ల గణేష్ పిలుపునిచ్చారు. సోమవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక బచ్చన్నపేట మండలం అధ్యక్షురాలు మోతె వెంకటమ్మ, కార్యదర్శి మామిడాల రాజేశ్వరి ల ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల తహసీల్దార్ రామానూజవారికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వికలాంగుల పింఛన్లు, ఇండ్ల స్థలాలు, ఇంటి లోన్లు , సబ్సిడీ రుణాలు తదితర సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలో 11వేల 700 వందల మంది వికలాంగులకు మాత్రమే చేయూత పెన్షన్లు వస్తున్నాయని గత 10 సంవత్సరాలనుండి క్రొత్త పింఛన్ల కోసం వికలాంగులు దరఖాస్తు చేసుకున్న క్రొత్త పింఛన్లు రాక అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేయాలని, జిల్లాలో టీసీపీసీలను ఏర్పాటు చేయాలని, వికలాంగుల కార్పొరేషన్లో క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం ఉద్యోగులను ప్రకటించి, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6వేలకు వెంటనే పెంచి అమలు చేయాలని అన్నారు. పెన్షన్



పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు వికలాంగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా అధ్యక్షులు, మండల మహిళా అధ్యక్షులు మామిడాల రాజేశ్వరి, మండల కార్యదర్శుల మోతే వెంకటమ్మ, మండల ఉపాధ్యక్షులు బైరగోని మహేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చూచి రాత పుస్తకాల వితరణ

**బచ్చన్నపేట, జూలై 7 (ప్రభాతవార్త):** చిన్న తనం నుండే రాత గుండ్రంగా అందంగా రాయడం అలవాటు చేసుకోవడం వల్ల భవిష్య త్‌లో తలరాత మారి ఉత్తములుగా రాణిస్తారని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. సోమవారం లయన్స్‌క్లబ్ జనగామ ఆబాద్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలం కొడవటూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్, చూచి రాత పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ప్రసంగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గొట్టం రాజశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కన్నా మాట్లాడుతూ క్లబ్ పూర్వ అధ్యక్షుడు శ్రీభాష్యం రఘు తన కుమారునికి ఉద్యోగం వచ్చిన సందర్భం పురస్కరించుకొని మొదటి నెల వేతనం నుండి రూ.15వేలు వెచ్చించి విద్యార్థులకు కావలసిన పుస్తకాలు వితరణ చేయడం అభినందనీయం అంటూ శ్రీభాష్యం రఘు సేవా నిరతిని కొనియా డారు. క్లబ్ అధ్యక్షుడు కె. సత్యనారాయణ మాట్లాడుతూ త్వరలో విద్యార్థులకోసం దంత పరీక్ష, నేత్ర పరీక్ష ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ప్రకటించారు. దాత శ్రీభాష్యం రఘు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయురాలు



రాజశ్రీ చిన్నపటి క్లాస్మేట్స్ని ఆచనువుతో తమ విద్యార్థులకు చూచి రాత పుస్తకాలు కావాలని కోరగానే మా అబ్బాయి అంగీకరించినట్లు చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో శేషాద్రి, క్లబ్ కార్యదర్శి పి. సురేష్ కుమార్, కోశాధికారి ఎస్. ప్రవీణ్, వడిశర్ల ప్రవీణ్, కె.సాయి, ఉపాధ్యా యులు ఏం.అంజయ్య బి. శ్రీనివాస్, జి. రమేశ్, సిహెచ్. విజయ్ కుమార్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రూప చైతన్య పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 282ను వెంటనే ఉపసంహరించుకోవాలి

**తరిగొప్పుల, జూలై 7 (ప్రభాతవార్త):** కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల అమలు లో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 282 జీవోను తీసుకొచ్చి 12 గంటల పని విధానాన్ని అమలు చేయడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ఏమిటో అర్థమవుతున్నదని సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ అన్నారు. తరిగొప్పుల మండల కేంద్రంలో ఈనెల 9న జరిగే సమ్మె కరపత్రాలు బుక్లెట్ లను ఆయన సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి హమాలి సంఘం నాయకులు పొండ్యాల అంజయ్య అధ్యక్షత వహించగా విజేందర్ పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో హమాలీలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ పొండ్యాల అంజయ్య, సీనియర్ నాయకులు చింతల బుచ్చయ్య, తరిగొప్పుల మల్లేశం, ఎదునూరి నర్సయ్య, కత్తి మోహన్, రాజబోయిన శ్రీను, కూకట్లకు కిష్టయ్య, మామిడాల రమేష్, ఆసరి గట్టయ్య, ఆసరి కుమార్, మర్రి రవి, చింతల రాజు, చింతల మహేందర్, దాసరి ప్రశాంత్, భాష బోయిన బాలరాజు, ఏనుగుల అమ్ములు, ఉచంతుల రాజు, పొండ్యాల శ్రీను, పొన్నాల



పరశురాములు, తాళ్లపల్లి వెంకటేష్, పినిమల్ల కరుణాకర్, నందరబోయిన పోశయ్య, నందరబోయిన రాకేష్, పొన్నాల రాజు, తుమ్మల అశోక్, పండుగ కృష్ణ, చిలువేరు అనిల్, ఉప్పలయ్య, బోయిని నవీన్, సుంకరి లచ్చినారి, చింతల ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నర్మెట, జూలై 7 (ప్రభాతవార్త):** వర్షాకాలం సమీపిస్తున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి ఉదయ్ కిరణ్ సోమవారం తెలిపారు. ప్రజలు పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని పరిసరాలలో నీరు నిలవకుండ చూసుకోవాలని తెలిపారు. విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. పనికిరాని వస్తువులను ఇంటిలో నిలువ చేసుకోకూడదని అన్నారు. వంటసామాగ్రి పైన మూతలను ఉంచాలని తెలిపారు. రాత్రివేళలో దోమలు రాకుండా కిటికీలు ధర్వాజలు మూసి పెట్టాలని అదేవిధంగా దోమతెరలను వాడాలని అన్నారు. నీరు నిల్వ ఉన్నచో బ్లీచింగ్ పౌడర్ కాలిన ఇంజన్ ఆయిల్‌ను వెదజల్లాలని తెలిపారు. పలు జాగ్రత్తలు పాటించినచో ఎలాంటి వ్యాధులు రావని తెలిపారు. కాగా, మండల కేంద్రంలో కొందరు వ్యక్తులకు డెంగ్యూవ్యాధి రావడంతో సోమవారం గ్రామపంచాయతీ అప్రమత్తమై నీరు నిల్వ ఉన్నచోట కాలిన ఇంజన్ ఆయిల్, ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ వేయించడం జరిగింది.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బచ్చన్నపేట, జూలై 7 (ప్రభాతవార్త):** ఎమ్మార్పీఎస్ 31వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జండా ఆవిష్కరణ అలాగే రోడ్ షో పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకల్లో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగాం జిల్లా ఇంచార్జ్ బోడ సునీల్ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బచ్చన్నపేట ఇంచార్జి పాకాల కుమారస్వామి మాదిగ, కో ఇంచార్జి ఆల్వాల విజయ్ కుమార్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు నల్ల అంజయ్య మాదిగ, ఆల్వాల నర్సింగరావు మాదిగ, అనీల్ మాదిగ, గిద్దల రమేష్, ఆల్వాల రాజు మాదిగ,తుడుం రాజు, మొద్దు భాస్కర్, బొట్ల గణపతి అలిపుర్ అధ్యక్షులు కొమ్ము శ్రీకాంత్ మాదిగ, పొచ్చన్నపేట బొంకురి శివాజీ, కొడువాటూర్ బంధరపు నరేష్, రాంచంద్రగూడెం బింగి రవి, కేసిరెడ్డిపల్లి తుడుం సందీప్, లింగంపల్లి బొడ్డ నవీన్, తదితరులు పాలొగొన్నారు.

# బీసీ కాలనీకి సీసీరోడ్డు మోక్షం ఎప్పుడో

**చిల్పూర్, జూలై 7 (ప్రభాతవార్త):** చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో పదవ వార్డు బీసీ కాలనీలో సిసిరోడ్డులేక కాలనీ వాసులు ఇబ్బందులకూ గురవుతున్నారు. రెండు నెలల క్రితం శ్రీపతిపల్లి గ్రామానికి సిసి రోడ్డు గ్రీన్ సిగ్నల్ వచ్చినాకూడా 10వ వార్డ్ 300మీటర్లు ఉన్న కూడ అటు వైపు సీసీ రోడ్ కాంట్రాక్టర్లు కనీసం అటువైపు కూడా రాలేదని కాలని వాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈసందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఒకే కాలనీలో వరుసగా 15ఇండ్లు ఉన్న కూడ సిసి రోడ్డు వెయలేదని, 10వార్డునుంచి అన్ని రూట్ మార్గాలు ఉన్న వదిలి వెళ్లాడం జరిగింది అని తెలిపారు. కొన్ని వాడల్లోరోడ్డు ముగింపు ఉన్న కూడ సిసి రోడ్డు పోశారని, వర్షం కురవడంతో ఎక్కడికక్కడే నీరునిలిచి దుర్వాసన,దోమలు ఎక్కువగా ఉండడం వల్ల కాలని వాసులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తక్షణమే స్పందించి సిసి రోడ్డు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

నర్సంపేట, జూలై 7, ప్రభాతవార్త

జూలై 9న దేశవ్యాప్త జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టియుసీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జులై 9న జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో సంఘటిత, అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌ని అమలు చేస్తామని బాటంగా ప్రకటించి అమలుకు పూనుకుంటుందని




తెలంగాణ ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటల పని దినంగా మార్చింది. రాత్రి షిఫ్టులో మహిళలు పనిచేయాలని నిర్ణయించింది. దేశంలో అనేక రాష్ట్రాలలో నాలుగు లేబర్ కోడ్‌లు కూడా సాగుతో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ కఠినంతన చేశారు. ఎప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించిన కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి కార్మికులు ఐక్యంగా ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ డివిజన్ నాయకులు బానోతు జవహర్‌లాల్, రాజేందర్, పంతేపూరు రాజు, కలిల్, విఠల్, మనోహరచారి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

నర్సంపేట, జూలై 7, ప్రభాతవార్త



పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఎమార్పిఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో ఎమార్పిఎస్ జెండా ఆవిష్కరణ చేసి మంద కృష్ణ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్పి జాతీయ ప్రతినిధి, వరంగల్ జిల్లా అధ్యక్షులు దళిత రత్న అంటె రవి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమం 30 ఏళ్లుగా ఈదుమూడి చిన్న గ్రామంలో 20మంది యువకులతో హక్కులతో ప్రారంభమైన ఉద్యమం 1994 నుండి నేటి వరకు 31 సంవత్సరాలుగా భారతదేశ వ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం జరుగుతుందని చెప్పులు కుట్టిన చేతితో చరిత్ర తిరగరాస్తున్న దండోరా దళపత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొలకలూరి నిరంజన్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ, ఎమార్పిఎస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గురుకులాల్లో అడ్మిషన్ అవకాశాలు కల్పించాలి

నర్సంపేట, జూలై 7, ప్రభాతవార్త



విద్యార్థులకు గురుకులాల్లో అడ్మిషన్ అవకాశాలు కల్పించాలని పీడీఎస్‌యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా, నర్సంపేట డివిజన్ పరిధిలో ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల సీఈసీ, హెచ్ఈసీ అడ్మిషన్ కోసం విద్యార్థులు వాలంటరీగా 40 నుండి 50 వరకు అప్లికేషన్ పత్రాలను నర్సంపేట సోషల్ వెల్ఫేర్‌లో సమర్పించుకోవడం జరిగింది. దీనిని అధికారులు పరిగణలోకి తీసుకొని విద్యార్థులకు అవకాశాలు కల్పించాలని దీని ద్వారా విద్యార్థుల యొక్క సిలబస్ కోల్పోతూ విద్యార్థులు విద్యకు వెనుకబడుతున్న పరిస్థితి ఏర్పడుతుందని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ పాఠశాల కళాశాలలో తక్షణమే సీట్ల భర్తీ చేయాలని అన్నారు.

## గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, జూలై 7, ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మనిచ్చే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీస్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఫార్మసిస్టు జ్యోతి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎం బుజ్జమ్మ, కత్తి సరస్వతి, రజిత, సరిత, ప్రభావతి, సునిత, కోమల, ఆశాలు సరళ, అరుణ, రమ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్‌కు వినతి

నర్సంపేట, జూలై 7, ప్రభాతవార్త



పట్టణంలోని మహేశ్వరం గ్రామంలో పారిశుద్ధ్య పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతూ మహేశ్వరం యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు మచ్చిక రాజుగౌడ్ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం గ్రామం నర్సంపేట మున్సిపాలిటీలో విలీనం అయినప్పటి నుండి ఇప్పటి వరకు నెలకు ఒకసారి మాత్రమే వచ్చి పారిశుధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నారని వానాకాలం సీజన్ వ్యాధులు వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కార్మికులు రెండు రోజులకోసారి వచ్చి పారిశుధ్య పనులు చేపట్టాలని వారు కోరారు.

## రైతులందరికి ఎరువులు సరిపడా అందుబాటులో ఉండాలి

నర్సంపేట, జూలై 7, ప్రభాతవార్త



వర్షాకాల వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతులకు ఎరువులు సరిపడా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వెంటనే ఎరువుల కొరత తీర్చాలని అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా నర్సంపేట తహసీల్దార్ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట సమగ్ర వ్యవసాయ ప్రణాళిక ప్రకటించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బహుళ జాతి కంపెనీల పురుగుమందుల ధరలను తగ్గించాలని రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మాషూక్, ఏఐకేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు అనుమాల రమేష్ పాల్గొన్నారు.

## రైతులను పట్టించుకోని ఎమ్మెల్యే దొంతి

### -బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంగని సూరయ్య

నెక్కొండ, జూలై 7, ప్రభాతవార్త



రైతులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షులు సంగాని సూరయ్య అన్నారు. సోమవారం ఒక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో వానాకాలం సీజన్ ప్రారంభ దశలో యూరియా కోసం సొసైటీలో ఎదుట రైతులు ఎగబడడం గమనార్హమని, ఇంత జరుగుతున్నా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పట్టించుకోకుండా ఉండటం సిగ్గు చేటని స్థానిక ఎలక్షన్ల కోసమే శంకుస్థాపనలు చేసి మాధవరెడ్డి ఈ రోజు రైతులు యూరియా కోసం గంటల తరబడి లైన్లో నిలబడి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పట్టించుకున్న పాపాన పోలేదని తక్షణమే నర్సంపేట నియోజకవర్గానికి సరిపడా ఎరువులు దిగుమతి చేయాలని లేనిపక్షంలో ఈ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలి

చెన్నారావుపేట, జూలై 7, ప్రభాతవార్త



వర్షాకాలం మొదలైనందున సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని నర్సంపేట డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.ప్రకాష్ అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. అనంతరం సిబ్బంది, ఆశా కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ అన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నివారణపై దృష్టి పెట్టాలన్నారు. చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు సకాలంలో టీకాలు వేసి లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని సరోజ, భద్రయ్య, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, జూలై 7, ప్రభాతవార్త



మండల కేంద్రం నెంబర్ వన్ కాలనీలో మృతుడి కుటుంబాన్ని స్థానికులు పరామర్శించారు. కాలనీకి చెందిన బొమ్మకంటి కొమ్మాలు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు గ్రామ పెద్ద బర్ల దేవదాసు, ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి అనిల్ ఆధ్వర్యంలో అక్కడికి చేరుకొని ఆ మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఉపాధ్యక్షులు జంగిలి రాజేష్, నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు, ఆకులపల్లి ఉప్పలయ్య, నర్మెట్ట యాదగిరి, ఆకులపల్లి అజయ్, బొమ్మకంటి రాజు, మాదాసి ప్రవీణ్, బారపాక నవీన్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఔషధ మొక్కల పెంపకంతో భావితరాలకు ఎంతో మేలు

**డాక్టర్ గుమ్మడవెల్లి శశిధర్ రావు**

*గణపురం జూలై 07 ప్రభాతవార్త*

ఔషధ మొక్కల పెంపకంతో భావితరాలకు ఎంతో మేలు చేస్తాయని ఆరోగ్యకర గ్రామ సమాజం వైపు అడుగులు వేయడం జరుగుతుందనిడాక్టర్ గుమ్మడవెల్లి శశిధర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని పరశురాం పల్లి గ్రామంలో ఔషధ మొక్కలను పంపిణీ చేశారు.ప్రకృతితో ఆరోగ్యం మీ ఇంట్లోనే అనే నినాదం లో భాగంగా ,ప్రకృతి పరిరక్షణతోపాటు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచే లక్ష్యంతో పరశురాం పల్లి గ్రామంలో ప్రత్యేకంగా ఔషధ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గుమ్మడవెల్లి శశిధర్ రావు మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో మన జీవనశైలి వేగంగా మారిపోతున్నదని రసాయనాల వాడకం పెరిగిన కొద్దీ ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని ఆయన అన్నారు. అలాంటి సమయంలో ప్రకృతితో మమేకమవడం, ఇంట్లోనే సహజమైన ఆరోగ్య పద్ధతులను అనుసరించడం ఎంతో అవసరమని



తెలిపారు, ఈ సందర్భంగా ప్రతి ఇంట్లో కనీసం ఐదు, ఆరు రకాల మొక్కలు ఉండాలని తెలిపారు ఈ సందర్భంగా ఉసిరి, కరివేప, మునగ చెట్టు, నిమ్మ మొక్కలను గ్రామస్తులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ ప్రకృతి వైద్యం ఆరోగ్యానికి మార్గదర్శి ప్రకృతి వైద్యం అనేది శరీరాన్ని స్వయంగా స్వస్థతకు తీసుకెళ్లే ప్రక్రియ అని ఇది పంచభూతాల ఆధారంగా పనిచేస్తుందని భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం. ఈ మూలకాలను సమతుల్యంగా ఉంచడం ద్వారా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచవచ్చున్నారు తులసి, అల్లం, మిరియాలు వంటి సహజ పదార్థాలతో కషాయాలు తయారు చేసి తీసుకోవడం ద్వారా జలుబు, దగ్గు వంటి సాధారణ సమస్యలకు ఉపశమనం ఇస్తాయని తెలిపారు.మొక్కలతో పాటు వాటివల్ల ఆరోగ్య ప్రయోజనాలపై తెలియజేసారు.మొక్క పేరు ఉపయోగాలుఉసిరి రోగనిరోధక శక్తిని పెంచుతుందని విటమిన్ సి సమృద్ధిగా ఉంటుందని కరివేప జీర్ణక్రియకు సహాయపడుతుందనిచర్మ సమస్యలకు ఉపశమనంమునగ చెట్టు పోషక విలువలతో నిండిన ఆకులు, కీళ్ల నొప్పులకు ఉపశమనంనిమ్మ శరీర డిటాక్స్, జలుబు నివారణ, రుచికరమైన ఆహారంలో భాగం అని వివరించారు. ఈ కార్యక్రమం పట్ల గ్రామస్తులు ఎంతో ఉత్సాహంగా స్పందించారని ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని మన ఆరోగ్యాన్ని మనమే సంరక్షించుకోవాలని గ్రామస్తులు పేర్కొన్నారు.ప్రతి ఇంట్లో ఇలాంటి మొక్కలు ఉంటే, ప్రతి ఇల్లు ఆరోగ్యం బాగుంటుందనే సందేశాన్ని ఈ కార్యక్రమం విజయవంతంగా చాటింది. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు కట్కూరి తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## పలు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*టేకుమట్ల జూలై 7 ప్రభాతవార్త:*



టేకుమట్ల మండలం కేంద్రం తో పాటు పలు గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జండా ఆవిష్కరణ చేశారు. కాగా రాఘవ రెడ్డి పేట, గర్మిళ్ల పెల్లి ,రాఘవపూర్, వెలిశాల, వెంకట్రావుపల్లి , బోర్నపల్లి, ఏం పే డు గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ మాట్లాడుతూ. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 31 సంవత్సరాల క్రితం ఏర్పాటు అయిన ఎమ్మార్పీఎస్ అనేక ఉద్యమాలు, ప్రజా పోరాటాలు చేసింది. ఎస్సీ వర్గీకరణ మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితమే అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏం కె ఫాలోవర్ దూడపాకశ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆక్కల రాజయ్య మాదిగ, కన్నూరు సారయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

*మల్హర్ రావు, జూన్ 7, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్ ) 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు కేసారపు నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, దళితుల హక్కుల కోసం పోరాడుతున్న నేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 61వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో గ్రామ పెద్దలను గౌరవిస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఇందారపు సిద్దు మాదిగ, నాయకులు తాండ్ర మల్లేష్, కేసారపు చంద్రయ్య, గ్రామ పెద్దలు మోహన్ రావు, అశోక్ రావు, ముడతనపల్లి ప్రభాకర్, మల్లికార్జున్, ఇందారపు ప్రభాకర్, కొమురయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఖమ్మంపల్లి సందీప్, జంగం పోచయ్య, తుంగపల్లి తుకారం, బూడిద రాజసమయ్య, బూడిద సతీష్, నారమల్ల నవీన్, శ్రీను, చరణ్, పవన్, హేమంత్, అభి, అరుణ్, రోజన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంఘం నేత

*మహదేవపూర్, జూలై 7, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర మైనింగ్ మరియు కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ గడ్డం వెంకటస్వామిని హైదరాబాదులోని ఆయన నివాసంలో సోమవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ నేత కలిసి మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని తెలిపారు.అనంతరం గడ్డం వివేక్ వెంకటస్వామి మైనింగ్ కార్మిక ఉపాధి కల్పన శాఖకు మంత్రిగా ఉన్నందున వెనుకబడిన ప్రాంతాలైన మహదేవపూర్, కాటారం, పలిమెల, మహాముత్తారం, మల్హర్ మండలాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని మంత్రికి విన్నవించగా స్పందించిన మంత్రి తప్పకుండా అధికారులతో మాట్లాడి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ నేత తెలిపారు.

## నవోదయలో 6వ తరగతి ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ఐడిఓసి కార్యాలయంలో అడ్మిషన్ల కరపత్రాల ఆవిష్కరణ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అడ్మిషన్ల కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..202627 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు.చివరి తేది జూలై 29, 2025 వరకు ఉన్నట్లు పేర్కొన్నారు.జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశం కోసం 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల్ని ఆహ్వానిస్తున్నారని, ఈ నోటిఫికేషన్‌ను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేయు విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన సూచించారు. అర్హతలు...విద్యార్థులు జిల్లా స్థానిక నివాసితులై ఉండాలని,202526 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ఉండాలన్నారు.2014 మే 1 నుండి 2016 జూలై 31 మధ్య జన్మించినవారు మాత్రమే అర్హులని తెలిపారు.ప్రభుత్వ / ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3వ మరియు 4వ తరగతులు పూర్తిచేసి ఉండాలన్నారు. అన్ని పాఠశాలలకు సమాచారం అందించి విద్యార్థులు దరఖాస్తు చేయు విధముగా అవగాహన కల్పించాలని డీఈఓ కు సూచించారు...పరీక్షా నిర్వహణ తేదీ.. డిసెంబర్ 13, 2025 న ఉంటుందని తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఉత్తమ విద్యా బోధన కలిగిన నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.సమాచారం కొరకు 9110782213,7993263431హెల్ప్ లైన్ నంబర్ల కు కాల్ చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణిమ, .డీఈఓ రాజేందర్, నవోదయ కళాశామాఫ్స్ ఉపాధ్యాయులు సురేష్, లిబ్రేరియన్ లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మరమ్మత్తు పనులను పరిశీలించిన మాజీ సర్పంచ్

*చిట్యాల, జూలై 7 ప్రభాతవార్త:*



మండలంలోని నవాబుపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తాన్న 33/11 సబ్ స్టేషన్ పనులు ము మ్మ రంగా సాగుతున్నారు. ఈ మేరకు సోమవారం గ్రామం నుండి సబ్ స్టేషన్ వరకు 11 కెవి లైన్ పోల్స్ వేయడం జరిగింది. పనులను మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా భర్త కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి పర్యవేక్షించారు.

## విద్యార్థులకు షూస్ పంపిణీ

*కాళేశ్వరం, జూలై 7,ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలం అన్నారంలో ఆర్ ఎం పి జస్వంత్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు షూస్. పంపిణి చేశారు.జస్వంత్ కు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో..

## -కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

బయ్యారం,జూలై7,ప్రభాతవార్త: ఈ నెల 4న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు, బయ్యారం చెరువుకు సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బయ్యారం మండల తహశీల్దారు కార్యాలయం నుండి ధర్నా నిర్వహించారు. దీనిపై సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి రైతులతో కలసి బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించి బిఆర్‌ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ టిఆర్‌ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తుందనే నమ్మకంతో 2014లో టిఆర్‌ఎస్ పార్టీలో చేరామని చేరిన తర్వాత నియోజకవర్గానికి చేసిందేమి లేదని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు నుండి



రోల్లపాడు ద్వారా నీటిని బయ్యారం చెరువు రిజర్వాయర్‌గా చేసి ఈ ప్రాంత అభివృద్ధి చేస్తామంటే మోసపోయి పార్టీలో కొనసాగామన్నారు. హరిప్రియ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సీతారామ ప్రాజెక్టు నుండి డి.పి.ఆర్ తెచ్చామని అబద్ధం చెబుతూ ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని 3200కోట్ల నిధులు డిపిఆర్ చేసి నీళ్ల తెస్తామంటే మీమేమైనా రైతులు అడ్డగించామా అని ప్రశ్నించారు. కొంత మంది ఈ ప్రాంతంలోని కొన్ని పార్టీలు స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను మోసగించేందుకు బయ్యారం చెరువును వాడుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే బయ్యారం చెరువుకి నీటిని తరలించి ఈ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో దేవాదుల ప్రాజెక్టు నీళ్లను బయ్యారం చెరువుకు తీసుకొచ్చేందుకు అనేకమార్లు పాకాల, కొత్తగూడ, గంగారం మండలాల పరిసర ప్రాంతాలలో పర్యటించామని అక్కడికి నీటిని తరలించి పందిపంపుల వాగులోకి ఆ నీటిని వదిలేస్తే గ్రావిటి ద్వారా బయ్యారం చెరువుకు అందడం ద్వారా రెండు పంటల రైతులకు చెరువ అవుతుందని తాపత్రయపడుతున్నామని దీనిని విస్మరించి రాజకీయ లబ్ధి పొందేందుకు బిఆర్‌ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటపతి, చాపల శ్రీను, నాగేశ్వరరావు, పగడాల శ్రీను, చెరుకుపల్లి నర్సయ్య, నాగమని, రైతులు పాల్గొన్నారు.

# ఉగ్గంపల్లిలో పీర్ల పండుగ సందడి

చిన్నగూడూరు,జూలై7,ప్రభాతవార్త: మండలంలోని ఉగ్గంపల్లిలో చివరి రోజు పీరీల ఊరేగింపుతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. గుండం చుట్టూ తిరుగుతూ అసైదులా అంటూ గ్రామస్థులు చిన్న, పెద్ద, కులమతాలకు అతీతంగా పాటలు పాడుతూ నృత్యాలు వేశారు. గ్రామంలో పీరీలను ఊరేగింపుగా తీసుకెళ్లగా పీరీలకు దట్టీలు కడుతూ మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపు అనంతరం సాయంకాలం పీరీల నిమజ్జనం చేశారు. పీరీల ఊరేగింపులో గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తే హిరో అవుతావా..!

## -నీ నైజం మండలంలో తెలవంది ఎవరికి

## -అధికారం ఎక్కడుంటే అక్కడే నీ పాగ

## -నీచ రాజకీయాలకు పాల్పడితే ప్రజలే బుద్ధిచెబుతారు

## -బిఆర్‌ఎస్ నేతల ఫైర్

బయ్యారం,జూలై7,ప్రభాతవార్త: అధికారం ఎక్కడుంటే అక్కడ ఉండే మధుకర్‌రెడ్డి నీ నైజం బయ్యారం మండల ప్రజలకు తెలియదా.. బిఆర్‌ఎస్ పార్టీలో ఉన్నన్ని రోజులు కేసీఆర్‌కు పాలాభిషేకం చేసి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిఆర్‌ఎస్ పార్టీ దయ్యం అయ్యిందా.. అంటూ బిఆర్‌ఎస్ జిల్లా, మండల నాయకులు ఏనుగుల ఐలయ్య, మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్, సొసైటి ఉపాధ్యక్షుడు గంగుల సత్యనారాయణ, మురళినాయక్‌లు కాంగ్రెస్ పార్టీపై ఘాటు విమర్శలు చేశారు. సోమవారం స్థానిక కోదండరాం ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2014నుండి2018వరకు కాంగ్రెస్ పార్టీ బిఫామ్‌పై గెలిచి కేసీఆర్ దేవుడంటూ అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ పార్టీలో చేరి సీతారామ ప్రాజెక్టు 2016-17 సంవత్సరంలో కుడి,ఎడమ కాలువల నుండి త్రాగు, సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం కోసం పార్టీ పాటుపడిందని



ఆనాడు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి అప్పుడే కదా గెలిచిందన్నారు. నాడు ఇల్లందు ఎమ్మెల్యేగా కోరం కనకయ్య గెలిచి కూడా రోల్లపాడు నుండి బయ్యారం చెరువుకు నీటిని తరలిస్తామని డిపిఆర్ తయారుచేసి దానిని కొంతమంది తమ స్వార్ధ ప్రయోజనాల కోసం రైట్ కెనాల్‌ను మరచి ప్రాజెక్టు నీటిని పాలేరుకు తరలిస్తున్నా ఆనాటి, నేటి ఎమ్మెల్యే కోరం కనకయ్య కాదా అన్నారు. నేడు ప్రభుత్వంలో ఉండి ఎందుకు అడ్డుకోవడం లేదని అధికారం ఎక్కడుంటే అక్కడ వారు ఉండడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎవరిని మోసం చేయాలని కేసీఆర్ బొమ్మలతో రాస్తారోకో నిర్వహించి దహనం చేయడం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని పదవులు అందుకొని నేడు కేసీఆర్ అధికారం పోయే సరికి దయ్యమంటారా అంటూ దమ్ముంటే బిఆర్‌ఎస్ బిక్షతో పదవిలో ఊరేగుతున్న సొసైటి చైర్మన్ పదవికి రాజీనామ చేయాలని సవాలు విసిరారు. సొసైటి చైర్మన్ అయి ఉండి ప్రజల్లో, రైతుల్లో అపోహలు సృష్టిస్తూ హిరో కావాలని చూస్తున్నావా అని, సీతారామ ప్రాజెక్టు నీటిని తరలించుకపోతున్న కొత్త డ్రామాకు కాంగ్రెస్ నాయకులు తెరలేపారని దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి గోదావరి నీటిని తెస్తామని కల్లబొల్లి కబుర్లు చెబుతూ మరోసారి మోసం చేసేందుకు పనిచేస్తున్నారని ఆరోపించారు. మరో ఐదేళ్ల కాలయాపనతో రైతుల నోళ్లలో మట్టిపోయాలని చూస్తున్నారని దీనిని రైతులు గమనిస్తున్నారన్నారు. మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ సహకారంతో కుడి కాలువ ద్వారా బయ్యారం చెరువుకు నీటిని అందించేందుకు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ 3200కోట్లతో డిపిఆర్ తయారుచేసి 2023లో ఆర్థిక శాఖకు ఇచ్చారని వారి వద్ద ఉన్న పెండింగ్ ఫైల్‌ను కదలించలేని కాంగ్రెస్ నాయకులు అవాకులు, చెవాకులు పెలుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం బయ్యారం చెరువుకు గోదావరి నీటిని తలించి సస్యశ్యామలం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల దశలవారి ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలు విని మరోసారి మోసపోవద్దని హితవు పలికారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతంలో నాయకుల తప్పుడు విధానాలతో భూస్థాపితం అవుతుందని స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తమ ఉనికిని చాటేందుకు బిఆర్‌ఎస్ పార్టీపై అవాకులు, చెవాకులు పెలుతూ మీడియా ముందుకు వచ్చి షో చేస్తున్నారని దుయ్యబట్టారు. జర్పుల శ్రీను, లక్ష్మణ్‌నాయక్, వీరభద్రం, సంపత్‌యాదవ్, ఉదయ్, సింగారం శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేసిన డియంహెచ్‌వో

## -డాక్టర్ రవిరాథోడ్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలంలో రవిబాబు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి అర్హతలు లేకుండా రోగులకు స్టెరాయిడ్ ఇంజిక్షన్లు, యాంటిబయెటిక్‌లు, సెలైన్ బాటిళ్ల ఎక్కిస్తూ చికిత్స చేస్తుండగా డియంహెచ్‌వో ఆగ్రహం వ్యక్తం చేస్తూ రవిబాబు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా డియంహెచ్‌వో మాట్లాడుతూ ప్రథమ చికిత్స కేంద్రం నిర్వహకులు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, యాంటి బయెటిక్ ఇంజెక్షన్‌లు, మాత్రలు ఇవ్వరాదని, ఐవి ఫ్లూయిడ్ పెట్టరాదని, పేరు ముందు డాక్టర్ అని రాసుకోరాదని హెచ్చరికలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో వారి వెంట డిప్యూటి మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ టౌన్,జూలై7,ప్రభాతవార్త:



నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో అడ్మిషన్ల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2026-27విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదలైందని ఈ నెల 29న ధరఖాస్తుకు చివరి తేది అని తెలిపారు. విద్యార్థులు స్థానిక నివాసితులై ఈ సంవత్సరం 5వ తరగతి చదువుతూ ఉండాలన్నారు. ప్రభుత్వ/ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 3,4వ తరగతులు పూర్తిచేసి ఉండాలని, అన్ని పాఠశాలలకు సమాచారం ఇచ్చి విద్యార్థులు ధరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని డిఈవోకు సూచించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపల్ బి.పూర్ణిమ, గణిత ఉపాధ్యాయులు సురేష్‌కుమార్, లైబ్రేరియన్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పని గంటల పెంపు జీవోను విరమించుకోవాలి

*నెల్లికుదురు,జూలై 7,ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో పనిగంటల పరిమితిని 8 గంటల నుండి 10 గంటలకు పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుండి పురవీధుల గుండా సాగి అంబేద్కర్ సెంటర్ వద్ద ఈ బైక్ ర్యాలీ ముగించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు, నాయకులు వారి పల్లి వెంకన్న ఇసంపల్లి సైదులు పెరుమాండ్ల బాబు గౌడ బొల్లం ఎల్లయ్య రామకోటి వీరస్వామి మల్లయ్య ఇరుగు అనిల్ నాగన్న స్టాలిన్ లెనిన్ ఆదర్శ్ రాజేష్ వీరన్నలు మాట్లాడుతూ జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల శ్రమను కారు చౌకగా మరింత దోపిడీ చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిగంటలను పెంచిందని విమర్శించారు. కార్మిక వర్గం లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడుతున్న సమయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ బాటలోనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడవడం కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర పాలకుల ఆలోచన ధోరణి తేటతెల్లమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక ఉత్తర్వులను రద్దు చేయాలని లేకపోతే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని కార్మికవర్గం పెద్దఎత్తున కదిలి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జులై 9 స్థానిక స్థానిక విశ్రాంతిభవనం నుండి తహసిల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ జరుగుతుందని ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## త్యాగానికి ప్రతీక మొహరం పండుగ

*తొర్రూరు జూలై 07 ప్రభాత వార్త*



తొర్రూర్ డివిజన్ కేంద్రం తో పాటు వివిధ గ్రామాల్లో ముస్లిం సోదరులు మొహరం పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక మొహరం పండుగ అని అన్నారు మొహరం మాసం ఆరంభం రోజున ఇస్లాం నూతన సంవత్సరం ప్రారంభం అవుతుందని తెలిపారు ప్రపంచంలో, దేశంలో ఉన్నటువంటి ముస్లిం సోదరులకు నూతన సంవత్సరం మొదలవుతుందని ఇది అరబ్బీ క్యాలెండర్ యొక్క మొదటి నెల అని మక్కాలోనీ అనిచివేత కు వ్యతిరేకత నుండి తప్పించుకోవడానికి మహమ్మద్ ప్రవక్త 622 సంవత్సరంలో మక్కా నుండి మదీనాకు వలస వెళ్లిన రోజుని చారిత్రాత్మకంగా ఇస్లామిక్ క్యాలెండర్ ప్రారంభాన్ని సూచిస్తుందని ఇది ఇస్లాం పరిరక్షణకు చాలా ముఖ్యమైన సంఘటనని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్ జలీల్, మహమ్మద్ అమీర్, మహమ్మద్ ఇస్లాం, మహమ్మద్ షబ్బీర్ అలీ, మహమ్మద్ షకీల్, మహమ్మద్ ఉమార్, కరీం తదితరులు పాల్గొన్నారు.

## హత్యా యత్నం కేసులో ముగ్గురు రిమాండ్

*నర్సింలపేట,జులై 7,ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం బక్క చంద్రు తండా లో ఈ ఉదయం భార్య,భర్తల పై భూ వివాదం నేపద్యంలో గొడ్డలి,కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేసిన ఘటనలో ముగ్గరు వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు ఎస్సై మాలోతు సురేష్ తెలిపారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*తొర్రూరు జూలై 7 ప్రభాతవార్త*



డివిజన్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు సోమవారం ఎమ్మార్పీఎస్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణను తొర్రూర్ మండల ఇన్చార్జి మంద యాకమల్లు మాదిగ ఆవిష్కరించారు ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా కేకును కట్ చేశారు అనంతరం జిల్లా కార్యదర్శి బచ్చలి వెంకన్న మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, డాక్టర్ రాజేందర్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ లు, హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా ఎస్సీల ఏబిసిడి వర్గీకరణకు ఉద్యమాలు చేసి ఏబిసిడి సాధించుకోవడం గర్వకారణమని అన్నారు కృష్ణ మాదిగ ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ఉద్యమం నడిపిన విధానం అన్ని రాజకీయ సామాజిక సంస్థలకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది అని అన్నారు. ఎంఈఎఫ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సోమవారం ఐలయ్య మాదిగ ,ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య ,మాదిగ ఏర్పుల వెంకన్న ,కుంట కొమ్ము బిక్షపతి , వెంకన్న గౌడ్ రాయిశెట్టి వెంకన్న , వేర్పుల పూర్ణచందర్ రాయి శెట్టి ఉపేందర్, బందు వెంకన్న, బంధు కొమరయ్య, ప్రవీణ్ ,రమేష్, ఎల్లయ్య. వివిధ కుల సంఘాల నాయకులు తదితరు లు పాల్గొన్నారు

## సేవాలాల్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి

*తొర్రూరు జులై 7 ప్రభాతవార్త*

బంజారా జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నతుడు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మండలంలోని వెలికట్ట శివారు పెద్దమంగ్య తండాలో సోమవారం సంత్ సేవాలాల్ మహారాజ్, మేరామా యాడి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు.గిరిజనుల్లోని సాధు గురువు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.స్థానికులతో కలిసి ఝాన్సీ రెడ్డి పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ...అడవి బిడ్డల ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం,సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడేందుకు సేవాలాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారని గుర్తు చేశారు.అందరూ సరైన మార్గంలో నడవాలని, మహిళలను గౌరవిస్తూ దురలవాట్లకు దూరంగా ఉండే జాతిని స్థాపించేందుకు పాటుపడిన సేవాలాల్ మహారాజ్ ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు.గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.ఈ వేడుకలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసి గిరిజనులపై ప్రేమ,అభిమానాన్ని చాటుకుంటుందని వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో సేవాలాల్ భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రకటించారు.నీతి,నిజాయితీకి బంజారాలు తార్కాణమని, బంజారా సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, మంగళపల్లి రామచంద్రయ్య,పేరటి యాకూబ్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,మహిళ మండల నాయకురాలు మాలోతు సునీత రాజేందర్,కాంగ్రెస్ నాయకులు జాటోత్ రాంలాల్ నాయక్,జాటోత్ సంతోష్ నాయక్,జాటోత్ శీను నాయక్, జె.మొగిలి నాయక్, జె.లచ్చిరాం,జాటోత్ అమల, రాధిక, మాలోత్ శంకర్, కిషన్,నారాయణ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

### మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్రావు

*నర్సింహులల పేట.... జూలై7.. ప్రభాతవార్త*



పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు అన్నారు. సోమవారం మండలంలోని బోడకా తండ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యం కోసం ఆ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు బానోత్ చంద్రశేఖర్ స్మార్ట్ టీవీ బాదావత్ బాలాజీ సౌండ్ సిస్టం బహుకరించడం పట్ల వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ ప్రధానోపాధ్యాయులు టి మహిపాల్ రెడ్డి ఉపాధ్యాయులు కర్ణాకర్ రెడ్డి వినోద్ కుమార్ అంగన్వాడీ టీచర్ సునీత తండా నాయకులు రాందాస్ సురేష్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు ఒక ఆయుధం లాంటిది

*నరసింహుల పేట... జులై 7. ప్రభాతవార్త*



ఓటు అనేది ఒక ఆయుధం లాంటిదని తొర్రూర్ ఆర్డీవో గణేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో నర్సింహులపేట చిన్న గూడూరు మండలాల బిఎల్ఓ ల జాతీయ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రతి ఒక్క బిఎల్వోలు ఓటర్ లిస్ట్ ల పనుల్లో నిరక్ష ్యంల్లి వహించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. తాసిల్దార్ జి రమేష్ బాబు మాస్టర్ ట్రైలర్స్ వీరన్న యాదగిరి సూపర్వైజర్లు బిఎల్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థినిలకు బాసర ట్రిబుల్ఐటి సీట్లు

*మహబూబాబాద్ టౌన్,జూలై7,ప్రభాతవార్త:*



మహబూ బాబాద్ జిల్లాకేంద్రంలోని శ్రీచైతన్య స్కూల్లో ముగ్గురు విద్యార్థినిలు బాసర ట్రిపుల్ ఐటిలో సీట్లు సాదించారని పాఠశాల ప్రిన్సిపల్ మదార్ తెలిపారు. సోమవారం సీట్లు సాదించిన విద్యార్థినిలు దాస్యం శరేనా, భూక్య సీతార, షేక్ సమ్రీన్లను తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. పదొవ తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణతతో పాటు జిల్లా టాపర్గా శ్రీచైతన్య స్కూల్ నిలువడం జరిగిందన్నారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను, శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, స్టేట్ అకాడమి కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ కోఆర్డినేటర్లు కృష్ణారావు, పార్వతి, గౌతమిలు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డీన్ నరేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ప్రైమరీ ఇంచార్జ్ ప్రవలిక, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ షాహనాజ్, ఏవో సుధాకర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా పిహెచ్‌డి పట్టాలు

*గూడూరు, జూలై 7, ప్రభాతవార్త*

కాకతీయ యూనివర్సిటీ నుండి పిహెచ్‌డి పొందిన మండలానికి చెందిన ఇద్దరు యువకులు సోమవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా పట్టాలు అందుకున్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న చిన్నఎల్లాపురం గ్రామానికి చెందిన బోడ రమేష్‌నాయక్ 2023లో కెయుసి నుండి సోషియాలాజీ విభాగం నుండి 'ఛేంజింగ్ ట్రెండ్స్ ఇన్ ట్రైబల్ సొసైటీ, సోషియో ఎకనమిక్ అండ్ కల్చరల్ సిస్టం ఆఫ్ లంబాడాస్ ఇన్ మహబూబాబాద్ డిస్ట్రిక్ట్' అనే అంశంపై పరిశోధన చేసి థీసిస్ సమర్పించిన క్రమంలో ఆయనకు పిహెచ్‌డి ప్రధానం చేసారు. అదేవిధంగా గూడూరు శివారు పెద్ద వడ్డెరగూడెం గ్రామానికి చెందిన ఒర్సు రాజేందర్ కూడా ఇదే విశ్వవిద్యాలయం ద్వారా 2022లో కెమిస్ట్రీ విభాగం నుండి 'సింథసిస్ అండ్ ఎవల్యూషన్ ఆఫ్ బయలాజికల్ యాక్టివిటీ ఆఫ్ సమ్ న్యూ వన్, టు, త్రీ ట్రైజోల్స్' అనే అంశంపై పరిశోధన చేసి



థీసిస్ సమర్పించగా ఆయనకు కూడా విశ్వవిద్యాలయం పిహెచ్‌డి ప్రధానం చేసింది. కాగా సోమవారం నిర్వహించిన కెయుసి 23వ స్నాతకోత్సవంలో వీరిద్దరు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పిహెచ్‌డి పట్టాలు అందుకున్నారు.

## తీజ్ ఉత్సవాలకు గుర్తింపునివ్వాలి

*గూడూరు, జూలై 7, ప్రభాతవార్త*

రాష్ట్రవ్యాప్తంగా గోర్‌బంజారాలు జరుపుకునే తీజ్ ఉత్సవాలకు ప్రభుత్వం అధికారిక గుర్తింపు ఇవ్వాలని గోర్‌సేన జిల్లా అధ్యక్షుడు బానోతు సురేష్‌నాయక్ కోరారు. గత ప్రభుత్వం తమ విజ్ఞప్తిని పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వమైనా తమ వినతిని పరిశీలించాలని అన్నారు. గోర్ సిక్వాడీ గోర్ సేన పిలుపు మేరకు ఈనెల 8న శీత్లా పండుగను, సెప్టెంబర్ 4న తీజ్ పండుగను బంజారాలందరూ ఒకేరోజు ఘనంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేసారు. ప్రతి సంవత్సరం ఆషాఢమాసంలో తమ పశువుల రక్షణ, పంటల సమృద్ధి కొరకు బంజారాలు ప్రత్యేకంగా శీత్లా భవాని పండుగను అత్యంత భక్తి శ్రద్ధల మధ్య జరుపుకుంటారని తెలిపారు.

## సమాచార హక్కు చైర్మన్ ను కలిసిన పింగిలి

*హసన్ పర్తి, జులై 7, ప్రభాతవార్త*



.రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ బి. అయోధ్య రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ హస్మత్ తుల్లా హుస్సేన్ ను సోమవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి మంర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించాడు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టంను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన కోరాడు. కలిసిన వారిలో ఆయనతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## పాఠశాలల నాయకత్వ అభివృద్ధి ధోరణిపై ఒక రోజు కార్యక్రమం



*ప్రభాతవార్త విద్యా విభాగం హన్మకొండ జూలై 7 :*

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హనుమకొండలో సోమవారం పాఠశాలల నాయకత్వ అభివృద్ధి ధోరణిపై ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు అధ్యక్షతన, క్వాలిటీ కోఆర్డినేటర్ డాక్టర్ బండారు మన్మోహన్ ఆధ్వర్యంలో ఒక రోజు కార్యక్రమం జరిగింది. ఇందులో రిసోర్స్ పర్సన్స్ రామకృష్ణ, వేణు ఆనంద్, మనోహర్ నాయక్, రమేష్ బాబులతోపాటు 35 మంది ఎఫ్ఎసి హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

## ఆర్టీసీ వరంగల్ రీజియన్ లో ఇద్దరు డిపో మేనేజర్ల బదిలీలు

*ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



ఆర్టీసీ వరంగల్ రీజియన్ లో ఇద్దరు డిపో మేనేజర్ లు బదిలీ అయ్యారు. వరంగల్ 2 డిపో మేనేజర్ గా పనిచేస్తదా వెల్దండి జోత్స్న ఖమ్మం రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఏవోగా బదిలీ అయ్యారు. అలాగే పరకాల డిపోలో డిపో మేనేజర్ గా పనిచేస్తున్న రవిచందర్ వరంగల్ 2 డిపో మేనేజర్ గా బదిలీ అయినట్లు ఎండి కార్యాలయం నుండి బదిలీ ఆర్డర్ విడుదల అయింది.

## కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

*జూలై 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని కాకతీయ యూనివర్సిటీ భూముల్లో కాకుండా మరి ఎక్కడైనా ప్రభుత్వ భూమిలో నిర్మించాలంటూ ఉద్యమాలు చేస్తున్న కె యు విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడానికి ఖండిస్తున్నామని ఎం సి పి ఐ (యు) హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గవర్నర్ కాకతీయ యూనివర్సిటీ వస్తున్న సందర్భంగా గవర్నర్ను కల్పించి మీ సమస్యలు పరిష్కారిస్తామంటూ నమ్మించి యూనివర్సిటీ కి పిలిపించి అక్రమంగా అరెస్ట్ చేసిన విద్యార్థి సంఘం నాయకులు ఏఐఎఫ్బిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున ను ఇతర విద్యార్థి సంఘం నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఎన్ రెడ్డి హంస రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు చేసే పోరాటానికి ఎం సి పి ఐ (యు) పూర్తి మద్దతు తెలుపుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని కేయూ లో భూములలో కాకుండా మరి ఎక్కడైనా ప్రభుత్వ భూములలో నిర్మించాలని అన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*శాయంపేట, జులై 7, (ప్రభాతవార్త)*

శాయంపేట మండల కేంద్రంలో సోమవారం 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తుడుం వెంకటేష్ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ జెడ్పిటిసి వంగల నారాయణరెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్ మాట్లాడుతూ.. జులై 7, 1994న ప్రకాశం జిల్లా ఈద్ ముడనే గ్రామంలో 20 మంది యువకులతో మాదిగ దండోరా ఉద్యమాన్ని వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ స్థాపించడం జరిగిందని అన్నారు. ఆరోగ్యశ్రీ, వృద్ధుల వికలాంగుల, వితంతుల పెన్షన్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ చట్టాన్ని కాపాడి అనేక పథకాలు సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానిదేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## పని గంటల పెంపు జివోను వెంటనే రద్దు చేయాలి

*జులై 7, ప్రభాతవార్త, సుబేదారి*

:తెలంగాణ రాష్ట్రంలో పనిగంటల పరిమితిని 8 గంటల నుండి 10 గంటలకు పెంచుతూ జారీ చేసిన 282 జి ఓ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట సిఐటియు, ఏఐటీయూసీ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీల ను దగ్ధం చేయడం జరిగింది. ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలని, కార్మిక వ్యతిరేక చర్యలు ఉపసంహరించుకోవాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ కార్మికుల శ్రమను కారు చౌకగా మరింత దోపిడీ చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిగంటలను పెంచిందని విమర్శించారు. కార్మిక వర్గం లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఈ సమయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ బాటలోనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడవడం కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర పాలకుల ఆలోచన ధోరణి తేట తెల్లమైందని విమర్శించారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య , ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్, సిఐటియు జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, బరుపట్ల మహేష్, మంద మల్లేశం, గొడుగు వెంకట్, కె రవీందర్, బోట్ల కుమారస్వామి, రవి, రీల్ పూర్ణచందర్ పాపయ్య లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.




## బలహీన వర్గాలకు అండగా ఉండేది ఎమ్మార్పీఎస్ జెండా

*గంగారం జులై 07 ప్రభాతవాగ్తంగారం*



మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మెంతిని సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్ ఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమనికి ముఖ్యఅతిధిగా జిల్లా నాయకుడు తీగల ప్రేమ్ సాగర్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం పీడిత బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు గా తుడుండెబ్బ రాష్ట్ర కార్యదర్శి బూర్క యాదగిరి,సిద్దబోయిన పాపారావు,రమేష్,బిక్షం,వెంకన్న, రహీం, తదితరులు పాల్గొన్నారు

## గూడూరులో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

*గూడూరు, జూలై 7, ప్రభాతవార్త*



ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫారెస్ట్‌ఆఫీస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంఘం జెండాను ఎగురవేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మందుల ప్రవీణ్, జాంబవ హెల్పర్ అసోసియేషన్ ప్రతినిధి కత్తి స్వామి, కె భిక్షపతి, బొడ వెంకన్న, కత్తి అశోక్, హెచ్ శివకృష్ణ, పి వెంకట్, తూళ్ల కృష్ణ, సంతోష్, శ్రీను, మనిచందర్, రవి, ముక్తేశ్వర్, మనోజ్, వినయ్, చరణ్, రమేష్, విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నియోనాటల్ సేవలపై అవగాహన

*గూడూరు, జూలై 7, ప్రభాతవార్త*

నవజాత శిశువుల మరణాల నివారణ లక్ష్యంగా అందిస్తున్న నియోనాటల్ సేవల గురించి నియోనాటల్ వాహన సిబ్బందికి సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఎంఆర్ఐ గ్రీన్‌హెల్త్ సర్వీసెస్ సంస్థ జిల్లా మేనేజర్ బత్తిని శ్రీనివాస్ గూడూరు సిహెచ్‌సి పరిధిలో ఉపయోగిస్తున్న నవనాటల్ వాహన సిబ్బందితో మాట్లాడి పలు అంశాలపై అవగాహన కలిగించారు. శిశువులకు అత్యవసర వైద్య సహాయమందించే నూతన నియోటల్ అంబులెన్స్ వాహనంలో ఉన్న అధునాతన పరికరాల పనితీరు వాటిని ఉపయోగించే విధానం గురించి సిబ్బందికి వివరించారు. ఈ పరికరాలను సమయానుకూలంగా ఉపయోగించి శిశువుల ప్రాణాలను కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో భిక్షపతి, నెహ్రూ, హనుమంతు, ప్రశాంత్, అనిల్, లెనిన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఆర్థిక స్వావలంబన వైపు మహిళల అడుగులు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల చేత మహిళల కొరకు నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జిల్లాలో ఘనంగా జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మహిళాశక్తి విజయోత్సవ సంబరాలను విజయవంతంగా నిర్వహించడానికి జిల్లా స్థాయిలో సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన జిల్లా సమైక్య సమావేశానికి అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ హాజరై విజయోత్సవ సంబరాల ఆవశ్యకత అలాగే నిర్వహణ గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళల్ని కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలను అన్ని అంశాల్లో సాధికారతపరచడానికి అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులను కోటీశ్వరులుగా మార్చడానికి అనేక జీవనోపాధి కార్యకలాపాలను అమలు చేయాడానికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలను అందిస్తూ వివిధ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. మహిళాశక్తి కార్యక్రమం ద్వారా లబ్ధిపొందిన మహిళలను ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని అన్ని సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ ఉద్దేశ్యంతోనే జరగనున్న విజయోత్సవ సంబరాలు జిల్లాలో ఘనంగా జరగాలన్నారు. ఇందుకోసం.. సోమవారం జిల్లా జిల్లాస్థాయిలో. 8వ తేదీన మండల స్థాయిలో, 9వ తేదీన గ్రామస్థాయిలో సమావేశాలను ఏర్పరిచి సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 10నుండి 16వ తేదీ వరకు జరిగే ఈ సంబరాల్లో నియోజకవర్గల వారీగా వడ్డీ లేని రుణాలు, ప్రమాద భీమా, లోన్‌భీమా కి సంబంధించిన చెక్కుల పంపిణీ, కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ సంబరాల్లో మహిళా శక్తి పథకంద్వారా లబ్ధిపొందిన మహిళలు తమ విజయాలను తోటి మహిళలతో పంచుకోవాలని, స్వయం సహాయక సభ్యులు ఆదర్శంగా తీసుకోని ఆర్థిక స్వావలంబన వైపు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్‌డిఏ నూరుద్దీన్, డిపిఎమ్‌లు, ఏపిఎమ్‌లు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# పరిష్కరించడానికి కృషిచేయాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**
ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పోలీసు అధికారులు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ వివిధ రకాల సమస్యలతో వచ్చిన 18 మంది బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించాలని, ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా, పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.

## గవర్నర్ ద్వారా పీహెచ్‌డీ పట్టాపొందిన ఆనందంలో అభ్యర్థులు

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 7 ప్రభాతవార్త :**





వివిధ విభాగాలలో గవర్నర్ ద్వారా పీహెచ్‌డీ పట్టా పొందడం పట్ల తమకు ఆనందంగా ఉందని ఆయా విభాగాలకు చెందిన అభ్యర్థులు తెలిపారు. ఈసందర్భంగా కొంతమంది పీహెచ్‌డీ పట్టాపొందిన అభ్యర్థుల వివరాలు...



- కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో గవర్నర్ ద్వారా పీహెచ్‌డీ పట్టా పొందడం ఆనందంగా ఉందని డాక్టర్ జోత్స్న డాక్టర్ రవీందర్ తెలిపారు.
- రాజనీతి శాస్త్రం విభాగంలో గవర్నర్ ద్వారా పీహెచ్‌డీ పట్టా పొందడం ఆనందంగా ఉందని డాక్టర్ జెట్టి రాజేందర్ తెలిపారు.



- గవర్నర్ ద్వారా పట్టాలు అందుకోవడం ఆనందంగా ఉంది.
- హిందీ విభాగంలో గవర్నర్ ద్వారా పీహెడ్డీ పట్టా పొందడం ఆనందంగా ఉంది అని డాక్టర్ జయంతి తెలిపారు.
- పొల్టీ న్యూట్రిషన్‌లో పీహెడ్డీ పట్టా గవర్నర్ ద్వారా తీసుకోవడం ఆనందంగా ఉంది అని డాక్టర్ ఎం. విజయ్‌కుమార్ తెలిపారు.



- గవర్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం లో గవర్నర్తో డాక్టరేట్ పట్టా అందు కోవడం గర్వంగా ఉందని డాక్టర్ పృథ్వీరాజ్ తెలిపారు.

# రైతులు పూర్వ సేంద్రీయ పద్ధతులను అలవర్చుకోవాలి

**-వ్యవసాయ అధికారుల సూచనల మేరకే ఎరువులు వాడాలి**

**-నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు**

**-కలెక్టర్ డా.సత్యశారద**





**సంగెం, జూలై 7, ప్రభాతవార్త**
రైతులు పూర్వ సేంద్రీయ పద్ధతులను అలవర్చుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద రైతులకు సూచించారు. సంగెం మండల పరిధిలోని గవిచర్ల గ్రామంలో వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ ఇఫ్కో కంపెనీ ఆధ్వర్యంలో నానో యూరియా, నానో డీఏపిలపై గవిచర్ల గ్రామ రైతు వేదికలు, సంగెం మండల వ్యవసాయ అధికారి సిహెచ్ యాకయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు పంట చేనులకు వాడుతున్న రసాయనక ఎరువులు, పురుగుమందుల గురించి కలెక్టర్ రైతులతో కొద్ది సేపు ముచ్చటిస్తూ మనుషులకు జ్వరం వస్తే జ్వరాన్ని బట్టి పారాసెటిమల్ ట్యాబ్లెట్ డాక్టర్ సూచనల మేరకే వాడుతాము కాని త్వరగా తగ్గిపోవాలని ఒకేసారి ఐదు ఆరు ట్యాబ్లెట్లు ఒకేసారి వాడితే అది మనుషులకు ప్రాణాంతక స్థితికి వెళుతామని అదేవిధంగా మొక్కకు కూడా సరిపోయేంత ఎరువులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకే వాడాలని మొక్క కూడా ఒక ప్రాణి దానికి కూడా జీవం ఉందంటూ మొక్కకు మానవ శరీరానికి ఉన్న డెఫినేషన్ ఎంతో చక్కగా వారిలో నివిడీకృతమయ్యే విధంగా డా.సత్యశారద వారికి క్లుప్తంగా వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నాటి పూర్వ రైతులు మంచి పౌష్టికరమైన ఆహారం తినే వారని నాడు ప్రతి రైతు ఇంటిలో పాడి పశువులు పెంచుకొని పశువుల పేడతోనే కంపోస్టు ఎరువుగా తయారు చేసుకొని అట్టి ఎరువుతో స్వచ్ఛమైన ధాన్యాన్ని పండించేవారని తెలిపారు. ఎలాంటి క్రిమీసంహారక మందులు పిచికారి చేయకుండా నాణ్యమైన కూరగాయలు, ఆహార ధాన్యాలు పండించే వారని అలాంటి స్వచ్ఛమైన ఆహారం నేడు దొరకకుండా పోయిందని ఆనాటి వ్యవసాయ రంగం కనుమరుగు అవుతుందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. నేడు రైతులు సేంద్రీయ ఎరువులు మరిచిపోవడం ఆందోళన కలిగిస్తుందని తమ తల్లిదండ్రులు చేసిన వ్యవసాయాన్ని నేటి రైతులు పునరవృతము గావించాలని ప్రతి ఇంటిలో పాడి పశువులు పెంచుకోవాలని పాడి లేని రైతు ఇల్లు పాడు అన్న సామెతగా కాకూడదని పాడి పశువులను పెంచుకుంటేనే ఆ రైతు పంటలు బాగా పండుతాయని పాడి గేదెలను పెంచుకుంటే స్వచ్ఛమైన పాలు రైతే అందిస్తాడని, పాల డెయిరిలు కూడా అవసరం లేని కల్తీ లేని పాలు రైతులే స్వయాన ఉత్పత్తి చేయవచ్చని రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా అన్ని విధాలుగా కూరగాయలు, తోటలు పండించాలని రైతులే ఎక్కువగా ఎరువుల వాడకం తగ్గించి పాడి ఎరువులు వాడటం మొదలు పెట్టినప్పుడే అధిక దిగుబడులు సాధిస్తారని వ్యవసాయ అధికారుల సూచనలు రైతులు తూచా తప్పకుండా పాటించి నానో యూరియాను వాడాలని రైతులకు సూచించారు. వరంగల్ జిల్లా జెడి అనురాధ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మెలకువలు పాటిస్తూ ఎల్లప్పుడు ఒకే పంటపై ఆధారపడవద్దని ప్రతి సంవత్సరం పంట మార్పిడి చేసుకోవాలని, ఎక్కువ శాతం రసాయనిక ఎరువులపై ఆధార పడవద్దని, సేంద్రీయ ఎరువులు వాడి అధిక దిగుబడులు సాధించాలని ఆమె సూచించారు. రైతులు పూర్వకాలం నాటి పద్ధతులు పాటిస్తూ పాశువుల పంట నల్ల రేగడిని భూముల్లో పోసుకున్నట్లయితే రసాయనిక ఎరువుల భారం తగ్గుతుందని దీని వల్ల అధిక దిగుబడులు సాధించడమే కాకుండా ఆరోగ్యమైన జీవనం గడుపుతారని ఆమె రైతులకు తెలిపారు. రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు నూతన వంగడాలను ఎంచుకోవాలని, ఎల్లప్పుడు ఒకే రకమైన విత్తనాలు వాడటం వల్ల దిగుమతులు తగ్గుతాయని ఆమె రైతులకు సూచించారు. నానో యూరియా, నానో డీఏపీలపై ఇఫ్కో డైరెక్టర్ రైతులకు వాటివల్ల కలిగే పంట దిగుబడులపై అవగాహన కల్పించారు. వరంగల్ జిల్లా హార్టికల్చర్ అధికారి ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో పక్క రైతు ఐదు బస్తాలు వేస్తే నేను పది బస్తాలు వేస్తా అన్న పోటీతత్వంతో ఎరువులు వాడుతున్నారని ఇలాంటి పద్ధతిని అనుసరించవద్దని భూసాంద్రత గణనీయంగా పడిపోవడం జరుగుతుందని, పంటలకు చీడపీడల బెడద ఎక్కువై వైరస్ సోకి పంట దిగుబడి తగ్గుతుందని ఆయన తెలిపారు. ఒకే పంటపై ఆధారపడకుండా పంట మార్పిడి చేసుకోవాలని తెలంగాణలో ఫామాయిల్ తోటలు పండించుకోవడానికి అనుకూలమైన వాతావరణం ఉందని రైతులు ఎక్కు ఫామాయిల్‌పై మొగ్గు చూపాలని అవగాహన పరిచారు. అనంతరం రైతు పత్తి చేనులో యాంత్రిక పద్ధతి ద్వారా నానో యూరియా స్ప్రే విధానాన్ని పరిశ్రీలించారు. ఈ కార్యక్రమంలో మామునూరు వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త సౌమ్య, సంగెం తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎనుమాముల డైరెక్టర్ అచ్చ నాగరాజు, ఏఈవో రాజేందర్, ఆయా వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.